దీపావళి వేళ అప్పన్న దర్శన వేళల్లో మార్పులు

సింహాచలం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగను పురస్కరించుకుని సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శన వేళల్లో స్వల్ప మార్పులుంటాయని ఈఓ వేంద్ర త్రినాథరావు ప్రకటించారు. ఈనెల 20న నరక చతుర్దశి సందర్భంగా రాత్రి 7 గంటల వరకు, 21న దీపావళి పండుగ కారణంగా సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే భక్తులకు స్వామివారి దర్శనాలు లభిస్తాయన్నారు. ఆ రెండు రోజులు రాత్రి ఆరాధన సేవా టికెట్ల విక్రయాలుండవని పేర్కొన్నారు.

నెగ్గేనా? వీగేనా?

ఎలమంచిలి ఎంపీపీపై నేడు అవిశ్వాస తీర్మానం



ఎలమంచిలి మండల పరిషత్ కార్యాలయం

ఎలమంచిలి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి):

స్థానిక మండల పరిషత్ అధ్యక్షునిపై జనసేన పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందా? వీగుతుందా? అన్నది మరికొన్ని గంటల్లో తేలనున్నది. ఎంపీపీ పదవిలో బోదెపు గోవింద్ కొనసాగుతారా? లేకపోతే గద్దె దిగుతారా? అన్నది స్పష్టం అవుతుంది. దీనిపై మండలంలోని రాజకీయ వర్గాల్లో తీవ్రస్థాయిలో చర్చ జరుగుతున్నది.

- ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్న ఎంపీడీవో
- గత నెలలో నలుగురు సభ్యుల సంతకాలతో నోటీసు అందజేత
- 2/3 వంతు నిబంధన మేరకు తీర్మానం నెగ్గే అవకాశం
- ఒక్కరు వెనక్కు తగ్గినా.. ఫలితం తారుమారు



ఎంపీపీ గోవింద్ (ఫైల్)

ఎంపీపీ బోదెపు గోవింద్‌పై జనసేన పార్టీకి చెందిన నలుగురు ఎంపీటీసీ సభ్యులు గత నెలలో ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నోటీసుపై శనివారం సాయంత్రం నాలుగు గంటలకు మండల పరిషత్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకుని ఎంపీపీ గోవింద్‌ను పదవీచ్యుతుడిని చేయాలని జనసేన పార్టీ నేతలు కృతనిశ్చయంతో వున్నారు. వాస్తవంగా నాలుగేళ్ల క్రితం జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో మండలంలోని అన్ని (ఏడు) ఎంపీటీసీ స్థానాలను వైసీపీ కైవసం చేసుకుంది.

ఏటికొప్పాక-1 నుంచి నగిరెడ్డి అమ్మాజీ, ఏటికొప్పాక-2 నుంచి నగిరెడ్డి దేముడమ్మ (కొంతకాలం తరువాత మృతిచెందడంతో ఈ స్థానం ఖాళీగా వుంది), పులపర్తి నుంచి బోదెపు గోవింద్, రేగుపాలెం నుంచి రాజాన సూర్య చంద్రశేషగిరిరావు (శేషు), బయ్యవరం నుంచి ఊటకూటి రామగణేశ్, కొత్తలి నుంచి బర్రె శివలక్ష్మి, జంపపాలెం నుంచి శిలపరశెట్టి ఉమ గెలుపొందారు. ఎంపీపీగా బోదెపు గోవింద్, వైస్ ఎంపీపీలుగా రాజాన శేషు, శిలపరశెట్టి ఉమ ఎంపికయ్యారు. వాస్తవంగా ఎంపీపీ పదవిని రాజాన శేషు ఆశించారు. దక్కకపోవడంతో నిరాశ చెందారు. ఎంపీపీని నాలుగేళ్ల వరకు పదవి నుంచి దించే అవకాశం లేకపోవడంతో మిన్నకుండిపోయారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు రాజాన శేషు, ఎస్.ఉమ జనసేన పార్టీలో చేరారు.



ఎలమంచిలి ఇన్‌చార్జిఎంపీడీఓ శ్రీనివాసరావుకు అవిశ్వాస తీర్మానం నోటీసును అందజేస్తున్న ఎంపీటీసీ సభ్యులు (ఫైల్ ఫొటో)

మరో ఇద్దరు ఎంపీటీసీ సభ్యులను తనవైపు తిప్పుకుంటే గోవింద్‌ను ఎంపీపీ పదవి నుంచి దించే యోచ చ్చని భావించారు. ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఆశీస్సులు ఉండడంతో ఎంపీటీసీ సభ్యులు బర్రె శివలక్ష్మి, నగిరెడ్డి అమ్మాజీలను తమ గూటికి చేర్చుకున్నారు. అనంతరం ఎంపీపీ గోవింద్‌పై అవిశ్వాసం ప్రకటిస్తూ గత నెల 24వ తేదీన అనకాపల్లి ఆర్డీఓతోపాటు ఎలమంచిలి ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాసరావుకు నోటీసు అందజేశారు. దీనిలోని సంతకాల పరిశీలన, సభ్యులతో మాట్లాడిన అనంతరం ఈ నెల 18వ తేదీన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌కు ప్రత్యేక సమావేశం నిర్వ హించాలని నిర్ణయించారు. శనివారం సాయంత్రం నాలుగు గంటలకు మండల పరిషత్ హాలులో సమావేశం జరుగుతుంది. ప్రస్తుతం మండల పరిషత్‌లో ఆరుగురు ఎంపీటీసీ సభ్యులు వున్నారు. నిబంధనల ప్రకారం వీరిలో నలుగురు సభ్యులు అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేస్తే తీర్మానం నెగ్గుతుంది. ఇదే జరిగితే ఎంపీపీ పదవి నుంచి గోవింద్ వైదొలగాల్సి వస్తుంది. ఈ నలుగురిలో ఏ ఒక్కరు వ్యతిరేకించినా.. అవిశ్వాస తీర్మానం వీగిపోతుంది. గోవింద్ పదవికి ఢోకా వుండదు. అవిశ్వాస తీర్మానం కచ్చితంగా నెగ్గుతుందని రాజాన శేషు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

అనకాపల్లిలో షాపింగ్ ఫెస్టివల్

- సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ పేరుతో నేడు, రేపు మెయిన్ రోడ్డులో నిర్వహణ
- కలెక్టర్ విజయకృష్ణన్ వెల్లడి

అనకాపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి):



కె.విజయకృష్ణన్, కలెక్టర్

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 18, 19 తేదీల్లో అనకాపల్లిలో 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' పేరుతో షాపింగ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని, ప్రతిఒక్కరూ పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కె.విజయకృష్ణన్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపుని చ్చారు. మెయిన్ రోడ్డులో 'అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్'ను శని, ఆదివారాల్లో సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ ప్రయోజనాలను ప్రజలకు చేరువ చేయడం, వినియోగదారుల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. వ్యాపారులు, వ్యాపార సంస్థలు తమ ఉత్పత్తులను షాపింగ్ ఫెస్టివల్‌లో అందుబాటులో ఉంచుతారని తెలిపారు. ఈ ఫెస్టివల్‌లో ప్రత్యేక తగ్గింపు ధరల స్టాల్స్ ఏర్పాటు చేస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

కొత్తజిల్లాల్లో ఏసీబీ కార్యాలయాలు ఏర్పాటు యోచన

- అవినీతిపరుల గురించి సమాచారం వచ్చేలా క్షేత్రస్థాయి ప్రణాళిక
- ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్

..మెయిన్‌లో

గోకులాలకు ఆదరణ

80 శాతం రాయితీ ఇస్తున్న ప్రభుత్వం

- పశువులకు షెడ్ల నిర్మాణానికి ముందుకు వస్తున్న రైతులు
- ఈ ఏడాది జిల్లాకు 1,290 యూనిట్లు మంజూరు
- 1,381 మంది రైతులు దరఖాస్తు
- ఇంతవరకు 645 షెడ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- వివిధ దశల్లో నిర్మాణ పనులు



ఎస్.రాయవరం మండలం పెట్టుగోళ్లపల్లిలో నిర్మించిన గోకులం షెడ్డు

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)

పశుపోషణ రైతుల సంక్షేమానికి, ఆర్థికంగా వారిని ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం పలు పథకాలను ప్రకటించి అములు చేస్తున్నది. పశువులకు నీడ కోసం షెడ్ల నిర్మాణానికి పెద్ద మొత్తంలో రాయితీ ఇస్తున్నది. ఈ పథకాన్ని జిల్లాలోని అన్ని మండలాల రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారు.

గత వైసీపీ ప్రభుత్వం పశుపోషణ రైతుల సంక్షేమం, అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోలేదు. అంతకుముందు టీడీపీ హయాంలో రాయితీపై మంజూరు చేసిన పశువుల షెడ్లు నిర్మించుకున్న రైతులకు కనీసం బిల్లులు కూడా చెల్లించలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పశుపోషణ రైతులను పలు విధాలుగా ఆదుకునేందుకు చర్యలు చేపట్టింది. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకందారులు షెడ్లు నిర్మించుకునేందుకు 'గోకులం' పథకాన్ని అమలు చేస్తున్నది. ఆయా పశువులు, జీవాలు వర్షానికి తడవకుండా, వేసవిలో ఎండబారిన పడకుండా షెడ్లు నిర్మించుకునే రైతులకు పెద్ద మొత్తంలో రాయితీని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 650 మంది రైతులు ఈ పథకాన్ని వినియోగించుకున్నారు. దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు 1,290 షెడ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. గత ఏడాది ఆరు పశువులకు సరిపడ షెడ్డు నిర్మాణ వ్యయం రూ.2.30 లక్షలుగా అధికారులు నిర్ణయించారు. ఇందులో పది శాతం సొమ్మును రైతులు భరిస్తే.. మిగిలిన సొమ్మును ప్రభుత్వం సబ్సిడీగా ఇచ్చేది. అయితే ఈ ఏడాది ఈ షెడ్డు నిర్మాణ వ్యయాన్ని రూ.2 లక్షలకు తగ్గించింది. అర్హులైన రైతులు రూ.20 వేలు చెల్లిస్తే చాలు. మిగిలిన రూ.1.8 లక్షలను ప్రభుత్వం భరిస్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గోకులం షెడ్ల నిర్మాణానికి ఇంతవరకు 1,381 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. వీటిని పరిశీలించిన అధికారులు 645 షెడ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వీటిల్లో 41 షెడ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. 516 షెడ్లు వివిధ దశల్లో వున్నాయి. గోకులం షెడ్ల మంజూరుకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు అంటూ ఏమీ లేదని, షెడ్లు నిర్మించుకోదలచిన రైతులు గ్రామ సచివాలయాలు, మండల పశువైద్య కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. తరువాత క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హులైన వారికి మంజూరు చేస్తామన్నారు.

విలేజ్ క్లినిక్‌లకు మోక్షం

త్వరలో సొంత గూటికి ఆస్పత్రులు

- వైసీపీ హయాంలో అసంపూర్తిగా 154 భవనాలు
- బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ఆపేసిన కాంట్రాక్టర్లు
- భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం
- అంచనాలు రూపొందించి పంపాలని అధికారులకు ఆదేశాలు
- ప్రతిపాదనల తయారీలో పీఆర్ ఇంజనీరింగ్ శాఖ



చీడిగుమ్మలలో అసంపూర్తిగా ఉన్న విలేజ్ క్లినిక్ భవనం

నర్సీపట్నం. అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో విలేజ్ క్లినిక్‌లకు సొంతగూడు సమకూరనున్నది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణ పనులు చేపట్టి చేపట్టి, మధ్యలో వదిలేసిన భవనాలను పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో పునాదులుదాటి నిర్మాణాలు జరిగిన 154 భవనాల పనులు మొదలు పెట్టడానికి చర్యలు తీసుకుంది. ప్రతి ఒక్క భవనం ప్రస్తుత పరిస్థితి, నిర్మాణం పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావడానికి ఎంత ఖర్చు అవుతుందో అంచనాలు రూపొందించి పంపాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించింది.

గత వైసీపీ ప్రభుత్వం అనకాపల్లి జిల్లాలో 377 విలేజ్ క్లినిక్‌లకు భవన నిర్మాణాలు చేపట్టింది. ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేసింది. ఇందులో 162 భవనాలు మాత్రమే పూర్తయ్యాయి. వివిధ కారణాల వల్ల 61 భవనాల పనులు మొదలు పెట్టలేదు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో 154 భవనాలు పునాదులు దాటి వివిధ దశల్లో ఆగిపోయాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ విషయం ప్రభుత్వం దృష్టికి రావడంతో వీలైనంత త్వరగా భవనాలను పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని భావించింది. ఏ భవనం.. ఎంత వరకు పూర్తయ్యింది, మిగిలిన పనులు పూర్తిచేయడానికి ఎంత మేర నిధులు అవసరమో అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈసారి ఉపాధి హామీ పథకం నిధులతోపాటు 15వ ఆర్థిక సంఘం నిధులు, ప్రధాన మంత్రి సంపూర్ణ ఆరోగ్య పథకం నిధులతో విలేజ్ క్లినిక్‌ల భవన నిర్మాణాలు పూర్తి చేయాలని భావించింది.

జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులు అందించిన వివరాల ప్రకారం అనకాపల్లి మండలంలో 11 భవనాలు, అచ్యుతాపురం మండలంలో 13, బుచ్చెయ్యపేటలో 4, చీడికాడలో 1, గొలుగొండలో 6, కె.కోటపాడులో 9, కశింకోటలో 11, కోటవురట్లలో 8, మాడుగులలో 7, మాకవరపాలెంలో 5, మునగపాకలో 4, నక్కపల్లిలో 10, నర్సీపట్నంలో 4, నాతవరంలో 7, పరవాడలో 6, సబ్బవరంలో 7, ఎలమంచిలిలో 3, పాయకరావుపేటలో 12, రాంబిల్లిలో 8, రావికమతంలో 7, రోలుగుంటలో 7, ఎస్.రాయవరం మండలంలో 9 భవనాలు ఉన్నాయి.

ఫార్మా కాలుష్యానికి చెక్

పీసీబీ అధికారులకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశాలు

- వ్యర్థ జలాలను శుద్ధి చేయకుండా సముద్రంలోకి విడిచిపెడుతున్నారని ఎప్పటినుంచో మత్స్యకారుల ఆరోపణ
- తనిఖీల్లో కొత్త సంస్థలకు భాగస్వామ్యం కల్పించాలని పీసీబీ నిర్ణయం



పరవాడ ఫార్మా సిటీ నుంచి శుద్ధి చేయని వ్యర్థాలను బయటకు విడిచిపెడుతుండడంతో సమీపంలోని మల్లోడిగెడ్డ వాగులో నల్లగా మారిన జలాలు (ఫైల్ ఫొటో)

విశాఖపట్నం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఫార్మా, ఇతర పరిశ్రమల నుంచి విడుదలయ్యే వ్యర్థ జలాల శుద్ధిపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులను డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అప్రమత్తం చేశారు. వ్యర్థ జలాలను పూర్తిగా శుద్ధి చేసిన తరువాతే సముద్రంలోకి విడిచిపెట్టేలా చూడాలని ఆదేశించారు. పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థ జలాలను శుద్ధి చేస్తున్నామని పరిశ్రమల యజమానులు, అన్నిరకాల పరీక్షలు చేసిన తరువాతే సముద్రంలోకి విడిచిపెట్టేందుకు అనుమతి ఇస్తున్నామని కాలుష్య నియంత్రణ మండలి చెబుతున్నా..క్షేత్రస్థాయిలో అందుకు భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. సముద్రంలోకి కాలుష్య జలాలు విడిచిపెట్టకుండా చూడాలని మత్స్యకారులు ఏళ్ల తరబడి డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం స్పందించడంతో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కార్యాచరణ రూపకల్పనకు నడుం బిగించారు.

ఉమ్మడి విశాఖ జిల్లాలో తీరం పొడవునా పలు ఫార్మా, కెమికల్ పరిశ్రమలు ఉన్నాయి. దివీస్, రాంకీ ఫార్మా (కొత్తగా విశాఖ ఫార్మా సిటీగా పేరు మార్చారు), బ్రాండిక్స్ ఇండియా అపెరల్స్, అచ్యుతాపురం ఎఫ్లూయింట్ ట్రీట్‌మెంట్ లిమిటెడ్, హెటిరో డ్రగ్స్ అండ్ ల్యాబ్స్, డెక్కన్ ఫైన్ కెమికల్స్‌కు వ్యర్థ జలాల నిల్వ కోసం చెరువులు, శుద్ధి చేయడానికి ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఉన్నాయి. వ్యర్థ జలాలను ట్రీట్‌మెంటు ప్లాంటులోకి విడిచిపెట్టి శుద్ధి చేయాలి. ఆ తరువాతే బయటకు విడిచిపెట్టాలి. ప్రతి ట్రీట్‌మెంటు ప్లాంటుకు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తాళాలు వేయాలి. శుద్ధి చేసిన జలాలను ల్యాబ్‌కు తీసుకువచ్చి పరీక్షించిన అనంతరం తాళం తీసి సముద్రంలోకి విడిచిపెట్టాలి. ఇదంతా చట్టపరంగా జరగాల్సిన ప్రక్రియ. అయితే ప్రతి పరిశ్రమ నుంచి శుద్ధి చేసిన జలాల్లో కాలుష్య కారణాలు లేవని నిర్ధారించుకున్న తరువాతే సముద్రంలోకి విడిచిపెడుతున్నామని అధికారులు చెబుతున్నారు. అయితే నిర్దేశించిన ప్రమాణాల కంటే అధికంగా వ్యర్థ జలాలను ఉత్పత్తి అవుతుండడంతో శుద్ధి చేయకుండానే కాల్వల ద్వారా సముద్రంలోకి వదులుతున్నారనేది ఆరోపణలు ఉన్నాయి. అలాగే పరిశ్రమలు శుద్ధి చేసినట్టుగా చెబుతున్న జలాల్లో కూడా ప్రమాణాలకు మించి రసాయన అవశేషాలు ఉంటున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా ఆక్సిజన్ శాతం తక్కువగా ఉంటుందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. ఈ జలాల్లో బలమైన ఆక్సీకరణ కారకాలు (ఫాస్ఫేట్, నైట్రోజన్, క్రోమియం, ఇతర రసాయనాలు) ఉండడంతో ఆక్సిజన్ పరిమాణం తగ్గుతుంది. దీంతో అవి సముద్రంలో కలిసిన తరువాత అక్కడ ఉండే మత్స్య సంపద, ఇతర జీవరాశులు మరోచోటకు తరలిపోతున్నాయంటున్నారు. శుద్ధిచేసే సమయంలో ప్రమాణాలు పాటించడం లేదని, అందుకే చేపల వేట గణనీయంగా తగ్గిపోయిందని మత్స్యకారులు అంటున్నారు. ఈ నేపథ్యంలో వ్యర్థ జలాల వల్ల సముద్రంలో కాలుష్యం పెరిగిందనే వాదనతో ఉప ముఖ్యమంత్రి ఏకీభవించారు. వ్యర్థ జలాల విడుదలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఇప్పటివరకూ పలు పరిశోధన సంస్థలలో తనిఖీలు, పరీక్షలు నిర్వహిస్తుండగా ఇక నుంచి వాటితోపాటు మరికొన్ని సంస్థలకు భాగస్వామ్యం కల్పించాలని నిర్ణయించింది. నిబంధనలు పాటించని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని పీసీబీ యోచిస్తోంది.

స్త్రీ శక్తికి విశేష స్పందన

రెండు నెలల్లో 31.5 లక్షల మంది ఉచిత ప్రయాణం

- రూ.11,32,82,000 జీరో టికెట్లు
- కిక్కిరిసిపోతున్న బస్సులు
- 116 శాతానికి పెరిగిన ఓఆర్




ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళలు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకానికి రోజురోజుకూ ఆదరణ పెరుగుతున్నది. దీంతో బస్సుల్లో ఓఆర్ అనూహ్యంగా పెరిగింది. ఆయా బస్సుల్లో మొత్తం ప్రయాణికుల్లో 70 శాతం మంది మహిళలే వుంటున్నారు. గతంతో పోలిస్తే మహిళా ప్రయాణికుల సంఖ్య రెట్టింపు అయినట్టు అధికారులు చెబుతున్నారు. అనకాపల్లి, నర్సీపట్నం డిపోల్లో మొత్తం 161 బస్సుల్లో స్త్రీ శక్తి పథకం అమలవుతున్నది. ఈ రెండు డిపోల నుంచి నడుస్తున్న పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రెండు నెలల వ్యవధిలో 31 లక్షల 50 వేల 151 మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు. వీరిలో 19 లక్షల 74 వేల 53 మంది అనకాపల్లి డిపో నుంచి 89 బస్సుల్లో, 11 లక్షల 71 వేల 98 మంది నర్సీపట్నం డిపో నుంచి 72 బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. తద్వారా ఆర్టీసీకి రూ.11,32,82,000 ప్రభుత్వ నుంచి రీయింబర్స్ అవుతుంది. ఉచిత ప్రయాణానికి అనుమతించిన అన్ని బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. స్త్రీశక్తి పథకం అమలుకు ముందు ఓఆర్ 70 శాతం ఉండగా, పథకం అమలులోకి వచ్చిన తరువాత 116 శాతానికి పెరిగిందని డీపీటీవో వి.ప్రవీణ చెబుతున్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల నుంచి మహిళలు పట్టణాలకు వెళ్లాలంటే ఆర్టీసీ బస్సుల కోసం వేచి ఉండకుండా అందుబాటులో వున్న ఆటోలు, మ్యాక్సీ క్యాబ్‌లు వంటి ప్రైవేటు వాహనాలను ఎక్కేవారు. ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చిన తరువాత బస్సుల కోసం ఎంతసేపైనా వేచివుంటున్నారని ఆర్టీసీ సిబ్బంది అంటున్నారు. స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నారని అభిప్రాయపడుతున్నారు.

నవంబరు 5న ఫణిగిరి ప్రదక్షిణ

- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- ఎమ్మెల్యే విజయ్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

రాంబిల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ శైవక్షేత్రమైన పంచదార్ల ఉమాధర్మలింగేశ్వరస్వామివారి ఫణిగిరి ప్రదక్షిణను విజయవంతం చేయాలని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. నవంబరు 5న జరిగే ఫణిగిరి పదక్షిణ కోసం శుక్రవారం ఆయన పంచదార్ల పుణ్యక్షేత్రం వద్ద పలు శాఖల అధికారులు, కూటమి నాయకులుతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గిరి ప్రదక్షిణ జరిగే మార్గంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. దారిలో వివిధ ప్రదేశాల్లో తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కూటమి నాయకులు దగ్గరుండి చూడాలన్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా అందరూ పనిచేయాలని కోరారు. అనంతరం ధర్మలింగేశ్వరస్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. పురోహితులు ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయమాధవి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, టీడీపీ సీనియర్ నేత వి.దినబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పప్పల నూకన్న దొర, సీఐ నరసింగరావు పాల్గొన్నారు.

కోరం లేక మునగపాక మండల సమావేశం వాయిదా



సమావేశం వాయిదా వేస్తున్నట్టు ప్రకటిస్తున్న ఎంపీడీవో ఉషారాణి

మునగపాక, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి) : కోరం లేక శుక్రవారం ఇక్కడ ఏర్పాటైన మునగపాక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం కావాల్సి ఉండగా, ఆ సమయానికి ఎంపీపీతో పాటు ఇద్దరు వైస్ ఎంపీపీలు మాత్రమే హాజరయ్యారు. 11.30 వరకు వేచి చూసినా మిగిలిన సభ్యులు రాకపోడంతో తాత్కాలికంగా వాయిదా వేసి మరోమారు 12 గంటల సమయంలో ప్రారంభించారు. ఆ సమయానికి మరో ఎంపీటీసీ సభ్యుడు విచ్చేశారు. దీంతో ఎంపీపీతో కలిసి ఆ సంఖ్య నాలుగుకు చేరింది. పదహారు మంది ఎంపీటీసీలకు గాను కేవలం నలుగురే హాజరు కావడంతో కోరం సరిపోలేదని ఎంపీడీవో ఎం.ఉషారాణి సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. హాజరు కానివారంతా వైసీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యులే. ఈ సమావేశానికి ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామిసత్యనారాయణ, వైస్ ఎంపీపీలు బోజా వెంకటలక్ష్మి, చిందాడ దేవి, ఎంపీటీసీ పాలిపిని శ్రీనుతో పాటు పలువురు సర్పంచులు హాజరయ్యారు. కారణాలు ఏమైనప్పటికీ సమస్యల పరిష్కార వేదికైన ఇటువంటి సమావేశాలకు సభ్యులు హాజరు కాకపోవడంపై పలువురు మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా అయితే సమస్యలు అధికారుల దృష్టికి ఎలా వెళతాయని చర్చించుకోవడం కనిపించింది.

కొత్త ఉపాధ్యాయులకు సాదర స్వాగతం



ఎలమంచిలిలో ఉపాధ్యాయులకు డైరీలను అందజేస్తున్న ఏపీటీఎఫ్ ప్రతినిధులు

ఎలమంచిలి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : డీఎస్సీ 2025 ద్వారా ఎంపికై శిక్షణ అనంతరం వారికి కేటాయించిన పాఠశాలలకు విచ్చేసిన కొత్త ఉపాధ్యాయులకు ఏపీటీఎఫ్ ఎలమంచిలి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘన స్వాగతం పలికారు. పెదపల్లి, కొత్తపేట, సోమలింగపాలెం ఆర్ఎస్ రోడ్డు, జంపపాలెంలలో పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు రాగా, వారికి ఫెడరేషన్ ప్రతినిధులు మల్లిపాటి సత్యనారాయణ, బి.సత్యనారాయణ, వై.సత్యారావు, పి.అప్పారావు తదితరులు సర్వీస్ రిజస్టర్, డైరీలను అందజేసి అభినందనలు తెలిపారు. అలాగే, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా కొత్తగా విచ్చేసిన వారికి స్వాగతం పలికారు.

ఏటికొప్పాకలో వైసీపీ కోటి సంతకాల సేకరణ

ఎలమంచిలి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మేజర్ పంచాయతీ ఏటికొప్పాకలో వైసీపీ నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఉద్దండం త్రినాథరావు, సీనియర్ నాయకుడు చింతలపాటి రాజబాబు మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు చెప్పారు. స్థానిక నేతలతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. నాయకులు సేనాపతి రాము, మైలారు శ్రీనివాసరావు, కరణం రవి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

▸▸ మునగపాకలో ఎమ్మెల్యే విజయ్‌కుమార్, ఎలమంచిలి పట్టణం కొత్తపేట పాఠశాలలో చైర్‌పర్సన్ రమాకుమారి ప్రారంభం



మునగపాక జడ్పీ పాఠశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుందరపు

మునగపాక, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి) : క్రీడా రంగం అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. ఇక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అంతకుముందు ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఆడారి సూర్యచంద్రరామారావు, కూటమి నాయకులు దాడి ముసిలినాయుడు, పెంటకోట విజయ్, టెక్కలి పరశురాం, బొడ్డేడ అప్పలనాయుడు, ఆడారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో...

ఎలమంచిలి : విద్యతో పాటు క్రీడా రంగంలో రాణిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చునని మునిసిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు శ్రీనుఅన్నారు. పట్టణంలోని కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. స్నేహ పూర్వక వాతావరణంలో క్రీడలు సాగాలన్నారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ పోటీల్లో పదకొండ పాఠశాలల నుంచి సుమారు 250 మంది విద్యార్థులు తలపడుతున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైవీ రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కరణం రవి కుమార్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కొఠారు కళావతి, పీఈటీలు కె.రాజు, మూర్తి, నానాజీ, సూర్యప్రకాశ్, ఇందిర, విజయ తదితరులు పాల్గొన్నారు.



రాంబిల్లి పాఠశాలలో కబడ్డీలో ఉత్సాహంగా తలపడుతున్న విద్యార్థులు



కొత్తపేటలో పోటీల ప్రారంభోత్సవంలో చైర్‌పర్సన్ రమాకుమారి

రాంబిల్లి హైస్కూల్ ఆవరణలో...

రాంబిల్లి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రం రాంబిల్లి హైస్కూల్ ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఎంఈవోలు ఎం.సూర్యారావు వి.సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, షాట్‌పుట్, లాంగ్‌జంప్ పోటీలు జరగనున్నాయి. రాంబిల్లి, దిమిలి, పంచదార్ల, కొత్తపట్నం, పెదకలవలాపల్లి, లాలంకోడూరు హైస్కూళ్లకు చెందిన విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా తలపడుతున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఖగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఆర్మీలో ప్రవేశానికి ఔత్సాహికులకు శిక్షణ'



ఎన్‌సీసీ కెడెట్లతో కల్నల్ బద్రి

అచ్యుతాపురం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఎన్‌సీసీ కెడెట్లతో పాటు ఆసక్తి గల విద్యార్థులు ఆర్మీలో ప్రవేశం పొందేందుకు శిక్షణ ఇవ్వనున్నట్టు ఆంధ్ర కంపోజిట్ రెజిమెంట్ ఎన్‌సీసీ ఆఫీసర్ కల్నల్ బద్రి తెలిపారు. ఇక్కడి ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ కెడెట్లు, విద్యార్థులను కలిసి మాట్లాడారు. దేహదారుఢ్యం, మెడికల్ ఫిట్‌నెస్ తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఎన్‌సీసీలో చేరే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఉన్నత చదువుల్లో చేరేందుకు, రక్షణ రంగంలో ఉద్యోగాల్లో ప్రత్యేక కోటా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి విద్యా సంస్థల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఎన్‌సీసీ ఆఫీసర్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

'ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి'



ఆక్వా రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

రాంబిల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. హరిపురం జనసేన పార్టీ కేంద్రీయ కార్యాలయంలో శుక్రవారం ఆక్వా రైతులతో ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ సమస్య అధికంగా ఉందని పలువురు తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్ విద్యుత్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకుంటుందని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వి.దినేష్‌బాబు, పప్పల నూకన్నదొరతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ఆక్వా రైతులు పాల్గొన్నారు.

సహకార రైతులకు డివిడెండ్ పంపిణీ

మునగపాక, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి చెందిన 3,664 మంది రైతులకు డివిడెండ్ పంపిణీ చేస్తున్నట్టు చైర్‌పర్సన్ విల్లూరి నూకనర్సింగరావు తెలిపారు. సంస్థ కార్యాలయం ఆవరణలో శుక్రవారం రూ.4.79 లక్షల డివిడెండ్ పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. నిరంతరం రైతులకు సేవలందిస్తూ వారికి అందుబాటులో ఉంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సభ్యుడు పాలిపిని రాము, కూటమి నాయకులు డొక్కా నాగభూషణం, దాడి ముసిలినాయుడు, పెంటకోట విజయ్, టెక్కలి పరశురామ్, దాడి శివ, సీఈవో పెంటకోట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

22న రగ్బీ పోటీలకు బాలికల జట్టు ఎంపిక

అచ్యుతాపురం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని భోగాపురంలో గల క్రీడా మైదానంలో ఈ నెల 22న ఖేలో ఇండియా రగ్బీ పోటీలకు బాలికల విభాగంలో జట్టు ఎంపిక జరుగుతుందని జిల్లా గౌరవాధ్యక్షుడు కూండ్రపు వెంకునాయుడు తెలిపారు. 18 సంవత్సరాలలోపు బాలికలను ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన వారు ఈనెల 25న గుంటూరు అరవింద సీబీఎస్‌సీ ప్లే గ్రౌండ్‌లో జరిగే పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. అక్కడ ప్రతిభ చూపే క్రీడాకారిణులు నవంబరు 25, 26 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే సౌత్ ఇండియా లీగ్ పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 88861 41984 నంబరులో సంప్రదించాల్సిందిగా కోరారు.

నేడు ఎలమంచిలి మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

ఎలమంచిలి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి మునిసిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుందని కమిషనర్ ప్రసాదరాజు తెలిపారు. చైర్‌పర్సన్ రమాకుమారి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించనున్నట్టు వివరించారు. అలాగే, అజెండాలోని అంశాలపై తీర్మానం జరుగుతుందన్నారు. సభ్యులతో పాటు ఆయా శాఖల అధికారులు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

ఎన్‌ఎంఎంఎస్ టెస్ట్‌కు హాజరయ్యే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులు

అచ్యుతాపురం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షకు హాజరయే విద్యార్థులకు ఇక్కడి ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.లక్ష్మణరావు దీనిని రూపొందించినట్టు వేదిక ప్రతినిధి మారిశెట్టి వెంకట అప్పారావు తెలిపారు. ఈ బుక్‌ను మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో అందజేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద రవి, ఎం.పద్మావతి, కల్పన, మారిశెట్టి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆదాయ వనరుల పెంపునకు కృషి

▸▸ ఎంపీడీవో విజయలక్ష్మి



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయలక్ష్మి

పాయకరావుపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పంచాయతీల్లో ఆదాయ వనరులు మరింత పెంచేందుకు సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపీడీవో పి.విజయలక్ష్మి సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో శుక్రవారం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇళ్లు, కుళాయి పన్నులు, వివిధ లైసెన్స్ ఫీజులు ఎప్పటికప్పుడు వసూలు చేయాలన్నారు. ఇళ్ల ప్లాన్లు, లేఅవుట్ల అభివృద్ధి ద్వారా వచ్చే ఆదాయం నిబంధనల ప్రకారం వసూలు చేయాలని సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో కె.డేవిడ్, పంచాయతీ కార్యదర్శి వైవీ.సత్యనారాయణ పంచాయతీల్లో విధులు, పారిశుధ్యం, తాగునీరు, వీధిలైట్ల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో...

నక్కపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల్లో సొంత ఆదాయ వనరులను ఎలా పెంపొందించుకోవాలనే అంశంపై సర్పంచులు, కార్యదర్శులకు శుక్రవారం శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో డీ సీతారామరాజు, సహజ సిద్ధమైన వనరులు, సంపద కేంద్రాల్లో సేంద్రియ ఎరువుల ఉత్పత్తులతో పంచాయతీ ఆదాయాలను ఎలా వృద్ధి చేసుకోవాలో వివరించారు. తద్వారా గ్రామాలభివృద్ధికి పాటుపడే అవకాశం వుంటుందని చెప్పారు.డిప్యూటీ ఎంపీడీవో కె.చలపతిరావు మాట్లాడుతూ పంచాయతీ సర్పంచ్‌లు, సెక్రటరీలు గ్రామస్తులను, యువతను సమన్వయపర్చుకుని పంచాయతీ వనరులను సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. అవసరమైతే ఎన్‌జీవోల సహకారం తీసుకోవాలన్నారు. అంతకుముందు ఎన్.నర్సాపురం గ్రామంలో శానిటేషన్ పనులను తనిఖీ చేశారు. డోర్ టూ డోర్ తడి, పొడి చెత్త సేకరణ పద్ధతిని పరిశీలించారు.

సీజేఐపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి

పాయకరావుపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్.గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ గంపల చినరాజు ఆధ్వర్యంలో పలువురు నాయకులు శుక్రవారం తహశీల్దార్ ఎస్ఏ.మహేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గంపల సుబ్బారావు, సలికే గోవిందరావు, కుందూరు కుమార్, ఏడిద అజయ్, సలికే అప్పలకొండ, మేమగిరి ప్రసాద్, సలికే గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

పది దుకాణాలపై కేసులు

నాతవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నాతవరం, పాయకరావుపేట మండలాల్లో పది దుకాణాలపై కేసులు నమోదు చేసినట్టు తూనికలు,కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్ డి.అనురాధ తెలిపారు. శుక్రవారం నాతవరం కిరాణ, ఇతర షాపుల్లో సిబ్బందితో కలిసి ఆమె తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల్లో వస్తువుల తయారీ తేదీల్లో తేడాలు, చిరునామాలు లేకపోవడం తదితర విషయాలపై కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. ఎలక్ట్రానిక్ కాటాలు సక్రమంగా ఉన్నది లేనిది పరిశీలించారు.

మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

పాయకరావుపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శుక్రవారం మండల స్థాయి ఆటల పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ పోటీలను టీడీపీ మండల అధ్యక్షుడు చించెలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్ తదితరులు ప్రారంభించారు. సాయంత్రం వరకు అండర్-14, అండర్-17 బాలురు విభాగాల్లో జరిగిన వాలీబాల్, కబడ్డీ, కోకో, షటిల్, చెస్, యోగా, అథ్లెటిక్స్ పోటీల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్ని ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఎంఈవో-2 జి.రమేశ్‌బాబు మాట్లాడుతూ శనివారం జరిగే బాలికల పోటీల్లో విజేతలు నర్సీపట్నంలో డివిజన్ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడల మండల కో-ఆర్డినేటర్ వైడీ.శ్యాంకుమార్, కూటమి నాయకులు మజ్జూరి నారాయణరావు, గూటూరు శ్రీను, పల్లా విలియంకేరి, కలిగట్ల శ్రీనివాసరావు, గొల్లపల్లి నాగు, ఆది, ఇంజరపు సూరిబాబు, కువల కుమార్ పాల్గొన్నారు.





పాయకరావుపేటలో ఆటల పోటీలను ప్రారంభిస్తున్న తోట నగేశ్.... ఎస్.రాయవరంలో వాలీబాల్ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

నక్కపల్లిలో..

నక్కపలి: మండలంలోని గొడిచెర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఎంఈవోలు నరేశ్, నాగన్నదొర, హెచ్ఎం ఎస్‌బీవీ సత్యకుమార్, టీడీపీ నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్ పోటీలు ప్రారంభించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలను విజయంతం చేసేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీల్లో గెలుపోటములు సాధన ఎంతో అవసరమన్నారు. బాలుర విభాగానికి సంబంధించి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను నిర్వహించారు. గొడిచెర్ల హైస్కూల్ పీడీ ఎం.లోవకృష్ణ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, పీఏసీఎస్ చైర్ పర్సన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ వైస్ ఎంపీపీ వి.రమణ, సీనియర్ హెచ్ఎం వేమగిరి నూకరాజు, కూటమి నాయకులు కోసూరి శ్రీను, వెలగా శ్రీను ,నానేపల్లి రాఘవులు, సుధాకర్, ఎన్.రత్నాజీ, షేక్ మున్నీషాబేగం తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్లలో...

కోటవురట్ల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. హెచ్ఎం సుకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలను టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, పార్టీ నేత జానకి శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాశీనాయుడు మాట్లాడుతూ ఆటల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. మొదటి రోజు అండర్-13, అండర్-17 విభాగాల్లో బాల, బాలికలకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ నిర్వహించగా ఆరు పాఠశాలల నుంచి సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిల్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు బాబు, పీఈటీలు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

కొరుప్రోలు ఉన్నత పాఠశాలలో..

ఎస్. రాయవరం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మండలస్థాయి క్రీడా పోటీలు కొరుప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు కప్పల ప్రసాద్ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. డిప్యూటీ డీఈవో అప్పారావుతో పాటు స్థానిక నాయకులు ప్రారంభించారు. తొలిరోజు అండర్- 14, 17 బాలికల విభాగంలో జరిగిన ఈ పోటీల్లో మండలంలోని 17 పాఠశాలలకు చెందిన 350 బాలికలు హాజరయ్యారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, చెస్, యోగా, అథ్లెటిక్స్ పోటీల్లో ఉత్సాహంగా తలపడుతున్నారు. కబడ్డీ అండర్ 14 విభాగంలో మొదటి స్థానం కొరుప్రోలు పాఠశాల బాలికలు, ద్వితీయ స్థానం చినగుమ్ములూరు బాలికలు నిలిచారు. కబడ్డీ అండర్ 17లో మొదటి స్థానం దార్లపూడి, ద్వితీయ స్థానం చినగుమ్ములూరు, ఖోఖో అండర్ 14 విభాగంలో మొదటి స్థానం చినగుమ్ములూరు, ద్వితీయ స్థానం పెదఉప్పలం, వాలీబాల్ అండర్17 విభాగంలో మొదటి స్థానం పెదగుమ్ములూరు, ద్వితీయ స్థానంలో వమ్మవరం పాఠశాలకు చెందిన విద్యార్థినిలు నిలిచారు. శనివారం నిర్వహించనున్న పోటీల్లో 350బాలురు పాల్గొంటారని హెచ్ఎం తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్, లోవరాజు, అమోరయ్య సమక్షంలో నిర్వహించారు. తొలుత టీడీపీ మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఉపాధ్యాయులు నానాజీ, సత్యనారాయణ, రమేష్, వరలక్ష్మి, శారద, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

టెండర్ల నోటిఫికేషన్ రద్దు చేయాలి

ఎస్. రాయవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నక్కపల్లి మండలం, రాజయ్యపేటలో ఏర్పాటు చేస్తున్న బల్క్ డ్రగ్ పార్క్ కంపెనీకు సంబంధించిన వ్యర్థ జలాలు, రసాయన జలాలను సముద్రంలోకి వదలడం కోసం ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ పిలిచిన టెండర్ల నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం అప్పలరాజు డిమాండ్ చేశారు. మండలంలోని ధర్మవరం అగ్రహారంలో శుక్రవారం అప్పలరాజు రాజయ్యపేట మత్స్యకారుల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు చేయొద్దంటూ గత 35 రోజులుగా రాజయ్యపేట మత్స్యకారులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు వై.నగేశ్, సీహెచ్ సోమేశ్, బి.నూకరాజు, టి.మాధవ, కె.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకార నాయకులతో కలిసి మాట్లాడుతున్న అప్పలరాజు

చిత్రలేఖనం పోటీల్లో చైత్రిని ప్రతిభ

▸▸ గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అభినందనలు





సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై చైత్రిని వేసిన ఆర్ట్... బాలికను అభినందిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

నక్కపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సూపర్ జీఎస్టీ 2.0 చిత్రలేఖనం పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి నక్కపల్లి బాలికోన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని కె.చైత్రిని ప్రతిభ చాటింది. మండల స్థాయిలో విజేతగా నిలిచిన చైత్రిని, ఇటీవల కశింకోటలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లోనూ ప్రథమ స్థానం సాధించింది. అనంతరం 13 ఉమ్మడి జిల్లాల నుంచి 13 మంది బాలికలను ఎంపిక చయగా, సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్ అనే అంశంపై చైత్రిని వేసిన పెయింటింగ్ ఆలోచింపజేసింది. దీంతో బాలికను విద్యా శాఖ ఆర్‌జేడీ విజయ్ భాస్కర్ గురువారం నేరుగా కర్నూలు తీసుకెళ్లారు. అక్కడ గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేశ్ చైత్రినిని రూపొందించిన పెయింటింగ్‌ను చూసి అభినందించారు. శుక్రవారం అమరావతిలో సీఎం చంద్రబాబునాయుడుకు చైత్రిని వేసిన చిత్రలేఖనం చూపించగా, ఆయన కూడా అభినందించినట్టు ఉపాధ్యాయులు చెప్పారు.

ఘనంగా బాలికా దినోత్సవం

పాయకరావుపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లలిత బాల్య వివాహాల నిర్మూలన, సైబర్ సెక్యూరిటీ, రక్త హీనత, లైంగిక సమానత్వం, సామాజిక బాధ్యత, స్వీయ రక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన పోటీల్లో విజేతలకు ఎంపీపీ పార్వతి, కూటమి నాయకులు చించెలపు ప్రదీప్, యాళ్ల వరహాలబాబు, తోట నగేశ్, పి.చిట్టిబాబు, ఎం.నారాయణరావు, పల్లా విలియంకేరి, జి.శ్రీను, శ్రీనివాసరావు బహుమతులు పంపిణీ చేశారు.

వరహానదిలో వ్యక్తి గల్లంతు

నర్సీపట్నం, అక్టోబరు 17 (ఆంధ్ర జ్యోతి): వరహానదిలో వ్యక్తి ప్రమాద వశాత్తు జారి పడి గల్లంతయ్యారు. బలిఘట్టం గ్రామానికి చెందిన పల్లి రామకృష్ణ గురువారం సాయంత్రం గేదెలను తోలుకొని వరహానదికి వెళ్లాడు. గేదెలను శుభ్రం చేసే క్రమంలో ప్రమావశాత్తు నదిలో జారి పడ్డాడు. దీంతో శుక్రవారం ఉదయం వరకు ఆచూకీ కనిపించలేదు. రామకృష్ణ భార్య పల్లి మణి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

భక్తిశ్రద్ధలతో గౌరీ పరమేశ్వరుల ఊంజల్ సేవ



గౌరీపరమేశ్వరులకు ఊంజల్ సేవ జరుపుతున్న భక్తులు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని గవరపాలెం గౌరీ పంచాయతన దేవస్థానంలో శుక్రవారం రాత్రి గౌరీ పరమేశ్వరుల ఊంజల్ సేవను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు అంపోలు గోపాల కృష్ణశర్మ, శేషు ఆది దంపతులకు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం కొణతాల ఈశ్వరరావు, పుష్పలత దంపతులు, కుటుంబ సభ్యులు ఊంజల్ సేవ చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా మండళ్లు ఆలపించిన భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు, ఫుట్‌పాత్‌లపై చెత్త వేస్తే చర్యలు : జడ్సీ



మెయిన్ రోడ్డులో ఫుట్‌పాత్‌పై చెత్త తొలగింపును పరిశీలిస్తున్న జడ్సీ చక్రవర్తి

అనకాపల్లి టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : రోడ్లు, ఫుట్‌పాత్‌లపై చెత్త వేస్తే చర్యలు తప్పవని జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కమిషనర్ కె.చక్రవర్తి హెచ్చరించారు. పట్టణంలో, జోన్ పరిధిలోని తాడి గ్రామాల్లో శుక్రవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. మెయిన్ రోడ్డులో పలుచోట్ల ఫుట్‌పాత్‌లపై చెత్త, వృథా మెటీరియల్ ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎక్కడబడితే అక్కడ చెత్తా చెదారం పారబోయవద్దని, జీవీఎంసీ వాహనాలు వచ్చేటప్పుడు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సిబ్బందికి అందజేయాలని సూచించారు.

బాలికా సాధికారతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



విజేతకు బహుమతి అందిస్తున్న తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీవో రమేష్‌నాయుడు

పరవాడ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థినులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని తహశీల్దార్ బి.నాగరాజు అన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇక్కడ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. బాలికా సాధికారత కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని హైస్కూళ్లలో వ్యాసరచన, వక్తృత్వ, ఆటల పోటీలను నిర్వహించారు. విజేతలకు తహశీల్దార్, ఎంపీడీవో రమేష్‌నాయుడు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఐసీడీఎస్ సీడీపీవో లలితకుమారి, సర్పంచ్‌లు చింతకాయల సుజాత, బండారు కల్పన, మోటూరు సన్యాసినాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు వియ్యపు చిన్న, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ బస్సు యాత్ర



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు

తుమ్మపాల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22 నుంచి వచ్చే నెల 12వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ బస్సు యాత్ర నిర్వహించనుదని ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఫణేంద్ర కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఇక్కడ ఆవిష్కరించి మాట్లాడారు. విద్యారంగానికి సంబంధించి ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కూటమి నేతలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యకు శాపంగా మారిన జీవో నంబరు 107, 108లను, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నంబరు 77ను రద్దు చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వసతిగృహాల్లో మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు. అలాగే, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు జగదీష్, సింహాద్రి, రాజు, కోదండరామ్ తదితరులు పాల్గొన్నారు.

అసకపల్లి రెవెన్యూలో భూ ఆక్రమణల గుర్తింపు

▸▸ ఎట్టకేలకు సిబ్బందితో రంగంలోకి దిగిన తహశీల్దార్ చిన్నికృష్ణ

▸▸ ఆక్రమణదారుల వివరాల సేకరణ ▸▸ చట్టపరంగా చర్యలకు సిద్ధం



ప్రభుత్వ భూమిలో నిర్మించిన షెడ్లను పరిశీలిస్తున్న తహశీల్దార్ చిన్నికృష్ణ

సబ్బవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అసకపల్లిలో రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. మండల కేంద్ర సబ్బవరానికి ఈ గ్రామం ఆనుకుని ఉండడంతో భూములకు ఇక్కడ భారీ గిరాకీ ఏర్పడింది. దీంతో అసకపల్లి వజ్రాల మెట్ట చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను కొంత మంది ఆక్రమించి, షెడ్ల నిర్మాణం చేపట్టారు. మరికొంత మంది విక్రయాలు కూడా జరిపినట్టు ప్రచారంలో ఉంది. ఇది గుర్తించిన రెవెన్యూ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. తహశీల్దార్ బి.చిన్నికృష్ణ, ఆర్ఐ బి.వీరయ్య, అసకపల్లి సచివాలయ సర్వేయర్ శుక్రవారం వజ్రాల మెట్ట చుట్టూ పర్యటించారు. ఖాళీ స్థలాల్లో ఉన్న పలు షెడ్లను పరిశీలించి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఆక్రమణదారుల జాబితా సిద్ధం చేయాలని తహశీల్దార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబరు 1 వజ్రాల కొండ చుట్టూ ఉన్న కొండ పోరంబోకు భూములు పరిశీలించినట్టు చెప్పారు. పలు చోట్ల ఖాళీ స్థలాలను కొంతమంది ఆక్రమించి షెడ్లు వేసుకోగా, ఇంకొంతమంది ఫెన్సింగ్ వేశారన్నారు. అదే విధంగా సుమారు ఎకరా కొండ పోరంబోకును ఆక్రమించి ఫెన్సింగ్ వేసి గేటు ఏర్పాటు చేయగా, సదరు భూమిని కూడా స్వాధీనం చేసుకున్నామని వివరించారు. సర్వే నెంబరు 16లో బంద పోరంబోకులో కొన్ని ఆక్రమణలు గుర్తించామన్నారు. అక్రమ నిర్మాణాలను ఎక్స్‌కవేటర్ సాయంతో కూల్చివేస్తామన్నారు. ఆక్రమణదారులలో కొంత మందిని గుర్తించామని, మరి కొంత మందిని గుర్తించాల్సి ఉందన్నారు. వీరందరిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మేమున్నామనీ.. మీకేం కాదనీ...

▸▸ సిబ్బంది నుంచి కలెక్టరేట్‌లో జేసీ జాహ్నవి., పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా.., టీడీపీ కార్యాలయంలో కార్యకర్తల నుంచి తాతయ్యబాబు, గోవింద వినతుల స్వీకరణ



కలెక్టరేట్‌లో ఉద్యోగి సమస్యలు తెలుసుకుంటున్న జేసీ జాహ్నవి

అనకాపల్లి కలెక్టరేట్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్‌లో డీఆర్వో వై.సత్యనారాయణరావుతో కలిసి ఆమె అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రతి నెలా మూడవ శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మొత్తం పదకొండు మంది విచ్చేసి తమ సమస్యలను విన్నవించగా, అందరితో జేసీ, డీఆర్వో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రెవెన్యూ శాఖ నుంచి ముగ్గురు, వైద్య ఆరోగ్య శాఖ నుంచి ఇద్దరు, ఖజానా శాఖ, గ్రామీణాభివృద్ధి, సర్వే, ల్యాండ్ సెటిల్‌మెంట్, విద్యాశాఖ, వెనుకబడిన తరగతుల శాఖ, మున్సిపల్ శాఖల నుంచి ఒక్కో ఉద్యోగి అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ పరిపాలనాధికారి విజయ్‌కుమార్, పీజీఆర్ఎస్ సెల్ పర్యవేక్షకుడు సురేష్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్పీ తుహిన్ సిన్హాకు సమస్యను వివరిస్తున్న కానిస్టేబుల్

అనకాపల్లిరూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : పోలీస్ వెల్ఫేర్ డేను ఇక్కడి జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న పలువురు సిబ్బంది నుంచి వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలపై ఎస్పీ తుహిన్ సిన్హా అర్జీలను స్వీకరించారు. ప్రతి ఒక్కరితో నేరుగా మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. సిబ్బంది సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమన్నారు. సాధ్యమైనంత వరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో..



టీడీపీ కార్యాలయంలో వినతులు స్వీకరిస్తున్న బత్తుల, పీలా

తుమ్మపాల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు తెలిపారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్‌లో మాట్లాడారు. ఎన్నికల హామీలను శతశాతం నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ ఏడాదిలోగా అనకాపల్లికి గోదావరి జలాలను తీసుకువస్తామన్నారు. నియోజకవర్గంలో పంట కాలువలు, ఆనకట్టల మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అనంతరం పార్టీ శ్రేణుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థలం కబ్జాకు గురవుతుందని స్థానిక నాయకులు ఫిర్యాదు చేయడంతో తహసీల్దార్‌కు ఫోన్ చేసి పీలా గోవింద చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే కశింకోట మండలం ఏఎస్ పేటలో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, స్మార్ట్ రేషన్ కార్డులను అందించాలని పలువురు నాయకులు కోరారు. ఇదే మండలంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని మరికొందరు విన్నవించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కర్రి బాబి, నాయకులు ఆడారి గోవిందరావు, సబ్బవరపు గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల వ్యాధి నిరోధక టీకాల సర్వీసులను అప్ డేట్ చేయాలి

▸▸ డీఎంహెచ్‌వో డాక్టర్ హైమావతి



ఏఎన్ఎంలతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ హైమావతి

అనకాపల్లి టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : పిల్లలకు వేసే వ్యాధి నిరోధక టీకాలకు సంబంధించిన అన్ని సర్వీసులను అప్ డేట్ చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.హైమావతి ఆదేశించారు. శుక్రవారం ఇక్కడి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన ఏఎన్ఎంల సమావేశంలో మాట్లాడారు. ఆర్‌సీహెచ్ పోర్టల్‌లోని చైల్డ్ సర్వీసెస్ 3500 పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని అప్ డేట్ చేయాలని స్పష్టం చేశారు. ఇందుకోసం 28 మంది ఏఎన్ఎంలను కార్యాలయానికి రప్పించి అప్‌డేట్‌కు సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఐవో డాక్టర్ కె.చంద్రశేఖర్‌దేవ్, డీఎస్‌వో రషీద్, ఏఎస్‌వో నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆందోళన

▸▸ విద్యుత్ శాఖలో రెగ్యులర్ చేయాలని నినాదాలు



ఈపీడీసీఎల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగుల తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇక్కడి ఈపీడీసీఎల్ ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ స్ట్రగుల్ కమిటీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు వేపాడ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పి.చంద్రశేఖర్, కార్యదర్శి ఆర్.సత్యారావు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులంతా సమస్యల పరిష్కారానికి ఒక్కటిగా నిలిచినట్టు చెప్పారు. సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలన్నదే తమ చిరకాల కోరికగా పేర్కొన్నారు. కాంట్రాక్టర్లను రద్దు చేసి విద్యుత్ సంస్థ నేరుగా వేతనాలు చెల్లించడం వలన సంస్థకు రూ. 192 కోట్లు మిగులుతాయని, వేతన వ్యత్యాసాలను సవరించవచ్చునని వివరించారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే విద్యుత్‌రంగ కార్మికులంతా సమ్మెకు సిద్ధమై ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వీవీ శ్రీనివాసరావు, ఆర్.శంకరరావు, పి.శ్రీనివాసరావు, డి.అప్పారావు, కె.రవికుమార్, నాగ అప్పారావు, అవతారం తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ సంస్కరణలపై అవగాహన ర్యాలీ



ర్యాలీలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, జీఎస్టీ విభాగం అధికారులు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ ఉత్సవాల్లో భాగంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఇక్కడ ర్యాలీ నిర్వహించారు. తొలుత సంస్థ అధికారి ఎల్.వి.రమణ ర్యాలీని ప్రారంభించగా, ఎన్టీఆర్ స్టేడియం నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా గుండాల జంక్షన్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరానికి చేరుకుంది. క్రీడా సంస్థ ఆధ్వర్యంలో పలు వస్తువులను ప్రదర్శనగా ఏర్పాటు చేయడంతో విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జీఎస్టీ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. క్రీడా వస్తువులపై గతంలో 12 శాతం ఉన్న జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం ఐదు శాతానికి తగ్గించిందని రమణ పేర్కొన్నారు. దీనివల్ల పరికరాల ధరలు అందుబాటులో వచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ డిప్యూటీ కమిషనర్లు శ్వేత, గణపతిరావు, స్పోర్ట్స్ డీలర్లు, క్రీడా ప్రాధికార సంస్థ కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి- పూడిమడక రోడ్డులోని జాతీయ రహదారి జంక్షన్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు తీవ్ర గాయాలకు గురయ్యాడు. ఇందుకు సంబంధించి ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలివి. వేపగుంట పరిసర ప్రాంతానికి చెందిన కరణం సూర్యప్రకాశరావు అనే వృద్ధుడు ద్విచక్ర వాహనంపై రాంబిల్లి వెళ్లి తిరిగి స్వగ్రామానికి బయల్దేరాడు. జాతీయ రహదారి సమీపంలోనికి రాగా అనకాపల్లి వైపు నుంచి హరిపాలెం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతనిని పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ట్రాఫిక్ ఎస్ఐ శేఖరం తెలిపారు.

బాణసంచా తయారు చేస్తున్న వ్యక్తి అరెస్టు

సబ్బవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మొగలిపురం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా బాణసంచా తయారు చేస్తున్న వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ జి. రామచంద్రరావు తెలిపారు. దీపావళి సమీపించిన నేపథ్యంలో మండలంలో ఉన్న పలు బాణసంచా తయారీ కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్టు చెప్పారు. మొగలిపురంలో దేముడు అనే వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా బాణసంచా తయారు చేస్తున్నట్టు గుర్తించామన్నారు. అతనిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్టు చెప్పారు. అనుమతులు లేకుండా బాణసంచా తయారు చేసినా, విక్రయాలు జరిపినా చర్యలు తప్పవన్నారు. ప్రజలు కూడా బాణసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరిగినా ఆయా కేంద్రాలకు వెంటనే సమాచారం తెలపాల్సిందిగా సూచించారు.

క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్తు

▸▸ ఎస్‌జీఎఫ్ అండర్ -19 బాల బాలికల క్రీడల ప్రారంభోత్సవంలో డీఐఈవో వినోద్‌బాబు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఐఈవో వినోద్‌బాబు

పరవాడ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పొందవచ్చని డీఐఈవో మద్దిలి వినోద్‌బాబు అన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆదేశాల మేరకు స్థానిక ఎస్‌వీఎస్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్ -19 బాల బాలికల కబడ్డీ, యోగాసన, చెస్ పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి 300 మందికిపైగా పోటీలకు హాజరయ్యారు. తొలుత ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వివరించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్టు ఉమ్మడి విశాఖజిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వీపీ పుష్పలత తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆయా కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

సబ్బవరం మండలం తవ్వవానిపాలెంలో...

సబ్బవరం : మండలంలోని తవ్వవానిపాలెం గల మినర్వా ఇంగ్లీషు మీడియం పాఠశాల గ్రౌండ్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి. ఎంపీపీ బోకం సూర్యకుమారి, సర్పంచ్ బోకం స్వామినాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో మెలగాలన్నారు. మండల స్థాయి నుంచి డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయికి వెళ్లి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.పద్మజ, గేమ్స్ కో-ఆర్డినేటర్ అబ్దుల్ రెహ్మాన్, ఉప సర్పంచ్ వనం దేముడుబాబు, మినర్వా స్కూల్ ప్రిన్సిపాల్ పైడింనాయుడు, పీడీలు రాజు, శేఖర్, రామస్వామినాయుడు, జక్కాన కుమారి తదితరులు పాల్గొన్నారు.



తవ్వవానిపాలెంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ

సీపీఆర్‌పై ప్రజలకు అవగాహన



సీపీఆర్ ద్వారా అవగాహన కల్పిస్తున్న డాక్టర్ లావణ్య

అనకాపల్లి టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఆయుర్వేద వైద్యశాలలో శుక్రవారం కార్డియో పల్మనరీ రీసస్టేషన్ (సీపీఆర్)పై డాక్టర్ లావణ్య ప్రజలకు అవగాహన కల్పించారు. ఒక వ్యక్తికి గుండెపోటు వస్తే చేయాల్సిన ప్రథమ చికిత్సలను డెమో రూపంలో అవగాహన కల్పించారు. అలాగే శ్వాస తీసుకోవడం లేదా గుండె కొట్టుకోవడం, ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర ప్రథమ చికిత్స ప్రక్రియను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

23 నుంచి ప్రత్యేక ఆధార్ శిబిరాలు

సబ్బవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఆధార్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు ఈ నెల 23 నుంచి 30 వరకూ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్టు ఎంపీడీవో పి.పద్మజ శుక్రవారం తెలిపారు. గొటివాడ సచివాలయ పరిధిలోని ప్రజలకు స్థానిక ప్రతిభ విద్యాలయంలో, బోదివలస సచివాలయ పరిధి వారికి గుల్లేపల్లి అక్షర పబ్లిక్ స్కూల్‌లో, తవ్వవానిపాలెం సచివాలయ పరిధి ప్రజలకు ఆర్కిడ్ స్కూల్‌లో, సబ్బవరం-2 సచివాలయ పరిధి ప్రజలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పైన పేర్కొన్న తేదీల్లో ప్రత్యేక శిబిరాలు కొనసాగుతాయని ఆమె వివరించారు. ఆయా ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

వినాయక మందిరం నిర్మాణానికి శంకుస్థాపన

తుమ్మపాల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మేజర్ పంచాయతీ తుమ్మపాల గవరపేట వీధిలో వినాయక మందిరం నిర్మాణానికి శుక్రవారం గ్రామ నాయకులు పీలా తాతునాయుడు దంపతులు శంకుస్థాపన చేశారు. తొలుత వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ పునాది రాయి వేశారు. దాతల పూర్తి సహకారంతో మందిర నిర్మాణం చేపట్టనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ



మాట్లాడుతున్న ఎంపీడీవో చంద్రశేఖరరావు

కశింకోట, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీల్లో ఆదాయ వనరులను పెంపొందించేందుకు సర్పంచులు, కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీడీవో సిహెచ్.చంద్రశేఖరరావు సూచించారు. ఇక్కడి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో మాట్లాడారు. పంచాయతీలో సొంత ఆదాయ వనరులు ఏ విధంగా పెంపొందించుకోవాలో వివరించారు. దీని వలన గ్రామాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా ఆయా పంచాయతీని అన్ని విధాలా అభివృద్ధి చేసుకోవచ్చునన్నారు. అనంతరం పలువురి సందేహాలను నివృత్తి చేశారు.

'సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి'

కశింకోట, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి) : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం తహశీల్దార్ సిహెచ్.తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి కొల్లి చిన్న అప్పారావు మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి గవాయిపై ఇటీవల దాడి జరగడం దారుణమన్నారు. ఇందుకు బాధ్యులను అరెస్టు చేసి, తక్షణమే శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చెవ్వేటి నాగరాజు, ముప్పిడి అప్పారావు, అప్పలరాజు, కొల్లి రమణ,పరమేష్, నరసింగరావు, నాని, మధు తదితరులు పాల్గొన్నారు.



అరటి ఆకులకు గిరాకీ

» ప్లాస్టిక్ నిషేధంతో పెరిగిన వినియోగం

» గతంలో 25 ఆకుల కట్ట రూ.40-50

» ఇప్పుడు రూ.80కి విక్రయిస్తున్న వ్యాపారులు

» విడిగా ఒక్కో ఆకు రూ.5కి అమ్మకం



రావులపాలెం నుంచి వ్యాన్‌లో అనకాపల్లి వచ్చిన అరటి ఆకులు (ఇన్‌సెట్‌లో) హోటల్‌లో వినియోగిస్తున్న అరటి ఆకులు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అరటి ఆకులకు గిరాకీ పెరిగింది. కొద్దిరోజుల క్రితంతో పోల్చితే ధరలు రెట్టింపు అయ్యాయి. ఇటీవల వరకు 25 ఆకులు (ఒక కట్ట) రూ.40 నుంచి రూ.50కి లభించేవి. కొద్ది రోజుల నుంచి రూ.80కి విక్రయిస్తున్నారు. అనకాపల్లిలోని అరటి, కొబ్బరికాయల మార్కెట్‌కు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం, ఎస్.రాయవరం మండలం వమ్మవరం ప్రాంతాల నుంచి అరటి ఆకులు దిగుమతి అవుతుంటాయి. 25 ఆకులను ఒక కట్టగా కట్టి, మినీ వ్యాన్ల ద్వారా ఇక్కడికి పంపుతుంటారు. అనకాపల్లి, చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన హోటళ్లు, కేటరింగ్ నిర్వాహకులతోపాటు ఆలయాల్లో వివిధ అవసరాలకు అరటి ఆకులను మార్కెట్‌లో నుంచి కొనుగోలు చేసి తీసుకెళుతుంటారు. సుమారు నెల రోజుల క్రితం వరకు 25 అరటి ఆకుల కట్ట రూ.40-50కి లభించేవి. అయితే అధికారులు ప్లాస్టిక్ నియంత్రణను కట్టుదిట్టంగా అమలు చేస్తుండడంతో అడుగున పేపరు, పైన పాలిథిన్‌తో తయారు చేసే భోజనం/టిఫిన్ ప్లేట్ల తయారీ, అమ్మకాలు నిలిచిపోయాయి. ఇంకా టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో ప్లేట్లపై పాలిథిన్ పేపరు వినియోగించేవారు. వీటిపైనా నిషేధం విధించడంతో ఆయా వ్యాపారులు ప్రత్యామ్నాయంగా అరటి ఆకులను వినియోగించడం మొదలుపెట్టారు. అడ్డాకులతో తయారు చేసే విస్తర్లతోపోలిస్తే అరటి ఆకుల ధర ఒకింత తక్కువ వుండడంతో వీటికి గిరాకీ పెరిగింది. ఆలయాల్లో కూడా భక్తుల అన్నసమారాధనకు అరటి ఆకులను వాడుతున్నారు. దీంతో అరటి ఆకుల ధరలు క్రమేపీ పెరుగుతున్నాయి. ప్రస్తుతం 25 ఆకులు రూ.80కి విక్రయిస్తున్నారు. మార్కెట్‌లో విడిగా ఆకులు కొనుగోలు చేయాలంటే ఒక్కో ఆకు ఐదు రూపాయలు చెబుతున్నారు

చురుగ్గా కేకే లైన్ డబ్లింగ్

కొత్తవలస-కిరండూల్ మధ్య అదనంగా మరో రైల్వే ట్రాక్ నిర్మాణం

» మొత్తం సుమారు 446 కిలోమీటర్లు

» ఇప్పటివరకూ సుమారు 300 కి.మీ. మేర పనులు పూర్తి

» 2028 నాటికి పూర్తయ్యే అవకాశం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

వాల్తేరు రైల్వే డివిజన్‌కు అత్యధిక ఆదాయం సమకూర్చేది కొత్తవలస-కిరండూల్ (కేకే) లైన్. బచేలిలోని గనుల నుంచి ఐరన్‌ఓర్‌ను ఈ మార్గంలోనే విశాఖపట్నం తీసుకువస్తారు. ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు పంపిస్తారు. ఈ మార్గం కొండలు, గుట్టలు, వాగులు మీదుగా సాగుతుంది. వర్షాలు కురిస్తే రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. కొండల పైనుంచి బండరాళ్లు పడుతుంటాయి. వాటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాల్సి వస్తుంది. ఒకే మార్గం ఉండడం వల్ల పరిశ్రమలకు ఐరన్‌ఓర్ సకాలంలో అందడం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ కేకే లైన్‌ను డబ్లింగ్ చేయాలని (మరో మార్గం అదనంగా) నిర్ణయించారు. సుమారు 446 కి.మీ. పొడవున కొత్త మార్గం వేయాల్సి ఉంది. కొండలను తవ్వి గుహలు, నదులపై వంతెనలు నిర్మించాల్సి వస్తోంది. ఇప్పటివరకూ సుమారు 300 కి.మీ. మేర పనులు పూర్తయ్యాయి. మొత్తం పనులు 2026 మార్చి నాటికి పూర్తి కావలసి ఉండగా, ఇంకో రెండేళ్లు అదనపు సమయం పట్టే అవకాశం ఉందని అధికార వర్గాల సమాచారం. ఇటీవల తరచూ వర్షాలు కురుస్తుండడంతో పనులు ఆగిపోతున్నాయని చెబుతున్నారు.

ఈ సెక్షన్‌లో ఆరు బ్లాకులు ఇంకా నిర్మించాల్సి ఉంది. రెండు స్టేషన్ల మధ్య దూరాన్ని ఒక బ్లాకుగా వ్యవహరిస్తారు. అంటే 12 స్టేషన్ల మధ్య అదనపు ట్రాక్ పనులు పూర్తి కావాల్సి ఉంది. వీటిలో రెండు బ్లాకులు చాలా క్లిష్టమైనవి. టన్నెళ్లు వేయాల్సి ఉంది. ఈ పనులు 2027-28 నాటికి అయ్యే అవకాశం ఉంది. బచేలి-కిరండోల్-కొరాపుట్ మధ్య నాలుగు బ్లాకుల పనులు మిగిలి ఉన్నాయి. వాటిలో ఒక బ్లాక్ ఈ ఏడాది చివరికి పూర్తి కానుంది. మిగిలినవి వచ్చే ఏడాది పూర్తిచేయడానికి యత్నిస్తున్నారు.

ఆరు నెలల్లోనే 48 మిలియన్ టన్నుల రవాణా

లలిత్ బొహ్రా, డీఆర్ఎం, వాల్తేరు

కేకే లైన్ వాల్తేరు డివిజన్‌కు గుండెకాయ లాంటిది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా గత ఏడాది కంటే 21 శాతం సరకు రవాణా పెరిగింది. తొలి ఆరు నెలల్లో 48 మిలియన్ టన్నుల సరకు రవాణా చేశాం. ఎన్ఎండీసీకి ర్యాకుల కొరత రాకూడదని ఇటు నుంచి ఎటువంటి సరకు లేకపోయినా ఖాళీ ర్యాకులను పంపుతున్నాం.

క్రైం... crime news

వరహా నదిలో వ్యక్తి గల్లంతు

నర్సీపట్నం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): వరహా నదిలో వ్యక్తి ప్రమాదవశాత్తు జారి పడి గల్లంతయ్యారు. బలిఘట్టం గ్రామానికి చెందిన పల్లి రామకృష్ణ గురువారం సాయంత్రం గేదెలను తోలుకొని వరహానదికి వెళ్లాడు. గేదెలను శుభ్రం చేసే క్రమంలో ప్రమావశాత్తు నదిలో జారి పడ్డాడు. శుక్రవారం ఉదయం వరకు ఆచూకీ కనిపించలేదు. దీంతో రామకృష్ణ భార్య పల్లి మణి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అగ్నిమాపక సిబ్బంది గాలించినా ఆచూకీ దొరక లేదని బంధువులు తెలిపారు.

పది దుకాణాలపై కేసులు

» తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ అనురాధ



నాతవరంలోని ఒక షాపులో తనిఖీ చేస్తున్న తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ అనురాధ

నాతవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నాతవరం, పాయకరావుపేట మండలాల్లో పది దుకాణాలపై కేసులు నమోదు చేసినట్టు తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ డి.అనురాధ తెలిపారు. శుక్రవారం నాతవరం కిరాణ, ఇతర షాపులల్లో సిబ్బందితో కలిసి ఆమె తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల్లో వస్తువుల తయారీ తేదీల్లో తేడాలు, చిరునామాలు లేకపోవడం తదితర విషయాలపై కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. వ్యాపారులు ప్రతి ఏడాది వేయింగ్ మిషన్‌కు ముద్ర వేయించుకోవాలని, అలాగే తూకం రాళ్లకు రెండేళ్లకొకసారి ముద్ర వేయించుకోవాలని కోరారు.

బస్సు ఢీకొని మహిళ మృతి

కూర్మన్నపాలెం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కూర్మన్నపాలెం కూడలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతిచెందింది. పోలీసుల సమాచారం మేరకు.. పెదగంట్యాడ ప్రాంతానికి చెందిన వియ్యపు పైడిరాజు, భార్య ఉమాదేవి (22) అనకాపల్లి మండలం కొత్తూరులో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లేందుకు శుక్రవారం తెల్లవారుజామున ద్విచక్రవాహనంపై బయలుదేరారు. కూర్మన్నపాలెం కూడలి సమీపంలో సింధియా నుంచి చోడవరం వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో పైడిరాజు ఎడమ వైపు, ఉమాదేవి కుడి వైపు రోడ్డుపై పడిపోయారు. ఆమె పైనుంచి బస్సు వెళ్లి పోవడంతో అక్కడికక్కడే మృతిచెందింది.

22న వైసీపీ 'చలో రాజయ్యపేట'

అనకాపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బల్క్‌డ్రగ్ పార్క్‌కు వ్యతిరేకంగా ఈ నెల 22న 'చలో రాజయ్యపేట' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు వైసీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ శుక్రవారం వెల్లడించారు. రాజయ్యపేట, పరిసర గ్రామాల ప్రజలు బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటు వ్యతిరేకిస్తున్నారని, అందువల్ల స్థానికుల కోరిక మేరకు బల్క్‌డ్రగ్ పార్క్ వ్యతిరేక ఉద్యమానికి వైసీపీ మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	125.00
లైవ్ ధర	145.00
విత్ స్కిన్	260.00
స్కిన్ లెస్	270.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	545
విజయనగరం	549
శ్రీకాకుళం	549

చిత్రజ్యోతి ★ SINCE 1965 ★

పంచాయతీ సెక్రటరీ



వింటేజ్ కపుల్ శివాజీ, లయ మరోసారి కలసి నటిస్తున్న చిత్రం నిర్మాణదశలో ఉంది. ఈటీవీ విన్‌తో కలసి శివాజీ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఆయన పంచాయతీ సెక్రటరీ శ్రీరామ్‌గా నటిస్తున్నారు. దీపావళి పండగ సందర్భంగా ఈ చిత్రం నుంచి శివాజీ లుక్ విడుదల చేశారు. తన కుటుంబంతో కలసి దీపావళి పండగ సెలబ్రేట్ చేసుకోవడానికి పటాసులు తీసుకెళుతున్న లుక్ అది. అన్యాయాన్ని సహించని వ్యక్తిగా, నిజాయతీపరుడిగా శివాజీ ఇందులో నటిస్తున్నారు. భార్యాబిడ్డలే అతని ప్రపంచం, వాళ్ల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా వెనుకాడని వ్యక్తి పాత్రలో శివాజీ అభినయం ఆసక్తికరంగా ఉంటుందని దర్శకుడు సుధీర్ శ్రీరామ్ చెప్పారు. చిత్రం టైటిల్, ఇతర విశేషాలు త్వరలో వెల్లడిస్తామన్నారు. అలీ, ధనరాజ్, ప్రిన్స్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

వంద శాతం హిట్ కొడతాం



సుధీర్ బాబు

సుధీర్ బాబు ప్రధాన పాత్రధారునిగా దర్శకద్వయం వెంకటేశ్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ తెరకెక్కిస్తోన్న చిత్రం 'జటాధర'. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన లభిస్తోంది. తాజాగా ప్రిన్స్ మహేశ్‌బాబు సోషల్ మీడియా వేదికగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్‌లో భూత పిశాచాలు, శాపగ్రస్త ఆలయాలు, ఆధ్యాత్మిక యుద్ధాలను కళ్లు తిప్పుకోలేని విధంగా చూపించారు. సుధీర్ బాబు నేలపై ఉన్న రక్తం తాగుతూ తపస్సులోకి వెళ్లే సన్నివేశం ఒళ్లు జలదరింపజేస్తుంది. భయానక సన్నివేశాలతో పాటు భారతీయ పురాణ వైభవాన్ని కూడా అద్భుతంగా తెరకెక్కించారు. అనంతరం నిర్వహించిన వేడుకలో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ 'ఈ సినిమాలో అద్భుతమైన కథ ఉంది. అంతకు మించిన భావోద్వేగాలుంటాయి. ధన పిశాచి పాత్రలో సోనాక్షి సిన్హా అదరగొట్టారు. ప్రేక్షకుల డబ్బులకు విలువ ఇచ్చినప్పుడు సినిమా వంద శాతం విజయం సాధిస్తుంది. 'జటాధర' కూడా వంద శాతం హిట్ కొడుతుంది. నవంబరు 7న కుటుంబ సభ్యులందర్నీ సినిమాకు తీసుకెళ్లండి' అని అన్నారు. నటి శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ 'చాలా రోజుల తర్వాత 'జటాధర'తో తెలుగులో నటించడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

విజయం సాధించాం



సిద్ధు జొన్నలగడ్డ

"తెలుసు కదా' సినిమా చేయాలని అనుకున్నప్పుడు నా మనసులో ఒక భయం ఉండేది. ఆ భయం యాక్టర్‌గా కాదు రైటర్‌గా. ప్రతీ సన్నివేశంలో పంచులు లేకుండా ప్రేక్షకుల్ని మెప్పించగలమా అనే సందేహం ఉండేది. ఈ రోజు ఆ భయం పోయింది. థియేటర్ల ఎదుట హౌస్‌ఫుల్ బోర్డులు చూస్తుంటే మేము విజయం సాధించామనే ఆనందం కలిగింది. సినిమాకు అన్ని చోట్ల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని అన్నారు హీరో సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా నీరజ కోన తెరకెక్కించిన చిత్రం 'తెలుసు కదా'. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రెస్ మీట్ నిర్వహించింది. చిత్ర దర్శకురాలు నీరజ కోన మాట్లాడుతూ 'సినిమాకు వస్తున్న స్పందనను చూస్తుంటే చాలా ఎమోషనల్‌గా ఉంది. చిత్ర కథలో మేము కనెక్ట్ అయిన పాయింట్‌తో ప్రేక్షకులు కూడా అంతే అద్భుతంగా కనెక్ట్ అయ్యారు. మా నిర్మాతలు విశ్వ గారు, కృతి గారు, హీరో సిద్ధు, హీరోయిన్లు రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి, చిత్ర బృందం మొత్తానికి కృతజ్ఞతలు' అని అన్నారు. నటుడు వైవా హర్ష మాట్లాడుతూ 'మా చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని చెప్పారు.

సందేశాత్మకం



జాతీయ అవార్డు గ్రహీత నరసింహ నంది దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ప్రభుత్వ సారాయి దుకాణం'. వైవ నరేశ్ గౌడ, పరిగి స్రవంతి మల్లిక్ నిర్మిస్తున్నారు. చిత్రబృందం ఇటీవలే టీజర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'మా సినిమా ప్రచార చిత్రాలకు చక్కని స్పందన వచ్చింది. కథానుసారం తెలంగాణ యాసలో కొన్ని పాత్రలు పలికిన సంభాషణలను కొందరు విమర్శించారు, కానీ సినిమా ఎవరినీ కించపరిచేలా ఉండదు. సందేశాత్మకంగా ఉంటుంది' అని చెప్పారు. త్వరలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని దర్శకుడు తెలిపారు.

అనుబంధాలను ఆవిష్కరించే చిత్రం



'నేను నటించే సినిమాలు చాలా బావుంటాయి అనే ఇమేజ్‌ను ప్రేక్షకుల దగ్గర తెచ్చుకోవాలనేదే నా ప్రయత్నం. అది 'కె-ర్యాంప్' చిత్రంతో పూర్తిగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. కుటుంబ అనుబంధాలను తెరపై గొప్పగా ఆవిష్కరించే చిత్రమిది' అని కిరణ్ అబ్బవరం అన్నారు. ఆయన కథానాయకుడిగా జైన్స్ నాని దర్శకత్వం వహించిన చిత్రం 'కె-ర్యాంప్'. రాజేశ్ దండా, శివ బొమ్మక్ నిర్మించారు. నేడు ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా శుక్రవారం చిత్రబృందం మీడియాతో ముచ్చటించింది. జైన్స్ నాని మాట్లాడుతూ 'మా సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే ప్రచార చిత్రాలతో మంచి ఆసక్తి ఏర్పడింది. ఈ సినిమాలో డైలాగ్స్ ప్రేక్షకులకు బాగా నచ్చాయి. వాటిని ప్రేక్షకులు చెబుతుంటే చాలా సంతోషంగా అనిపించింది. ప్రథమార్ధంలో ప్రేమకథ, ద్వితీయార్ధంలో కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటాయి' అని చెప్పారు.







నేడు ఎమ్మెల్యే రాజు జన్మదిన వేడుకలు


చోడవరం ఎమ్మెల్యే రాజు

చోడవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గం పరిధిలో శనివారం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు జన్మదిన వేడుకల కోసం నాయకులు, అభిమానులు విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈసారి జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా తిరుపతి వెళ్లడంతో, ఆయన స్థానికంగా అందుబాటులో ఉండే అవకాశం లేదు. దీంతో ఆయా మండలాల్లో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. బుచ్చెయ్యపేట మండలంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

గ్రామాల్లో సేవా కార్యక్రమాలు

రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ నాగగంగాధర్



చోడవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగగంగాధర్ తెలిపారు. పార్టీ కార్యాలయంలో అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం, అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అన్ని పంచాయతీలలో జన్మదిన వేడుకలు నిర్వహించాలని కోరారు.

బీఎన్ రోడ్డుపై సీఎం, డిప్యూటీ సీఎంలకు నివేదిక

జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు

చోడవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బీఎన్ రోడ్డు మరమ్మతు పనులపై ప్రత్యేక దృష్టిసారించామని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు చెప్పారు. రోలుగుంట నుంచి గంధవరం వరకు శుక్రవారం పార్టీ నేతలతో క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. బీఎన్ రోడ్డులో దారుణంగా దెబ్బతిన్న గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎన్ రోడ్డులో ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి ఉపశమనం కలిగించేందుకు రోడ్డు మరమ్మతు పనులకు సంకల్పించినట్టు తెలిపారు. త్వరలోనే ఈ పనులు చేపట్టి ప్రజల అసౌకర్యాన్ని తప్పిస్తామన్నారు ఇందుకు జనసైనికులతో పాటు పలువురు ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. బీఎన్ రోడ్డు దుస్థితిపై ప్రజలు పడుతున్న ఇబ్బందులపై పూర్తి నిడివితో కూడిన వీడియో డాక్యుమెంటేషన్ తయారు చేశామని, దీన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి, త్వరగా బీఎన్ రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభించేలా చూస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎ.రామప్పారావు, నాయకులు బలిజ మహరాజు, మైచర్ల నాయుడు, డీవీఎస్ నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దాసరి చిన్నబ్బాయి. పి.దొరబాబు, పీసీసీఎస్ డైరెక్టర్లు ఎం.బాబూరావు, నాలుగు మండలాల జనసేన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





భోజన బిల్లు బకాయిలు విడుదల చేయండి

జాయింట్ డైరెక్టర్‌కు భోజన పథకం కార్మికుల వినతి


జాయింట్ డైరెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న భోజన పథకం నిర్వాహకులు

చోడవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పాఠశాల మధ్యాహ్న భోజన పథకం బిల్లుల బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. భోజన పథకం కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి, అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి శుక్రవారం విజయవాడలో జేడీని కలిసి ఇబ్బందులును వివరించారు. త్వరగా బిల్లులు చెల్లించి ఆదుకోవాలని కోరారు. అలాగే కార్మికులపై పెరిగిన రాజకీయ వేధింపులు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై జేడీ స్పందిస్తూ బకాయిలు విడుదలకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. జేడీని కలిసిన వారిలో సంఘం రాష్ట్ర నాయకులు నాగమణి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.









వైసీపీ మేధావుల విభాగం అధ్యక్షుడిగా పోతురాజు


పోతురాజు

నాతవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): వైసీపీ మేధావుల విభాగం మండల విభాగం అధ్యక్షుడిగా పైల పోతురాజును నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పోతురాజు వైసీపీ మండ అధ్యక్షుడిగా, రాష్ట్ర పామ్‌ఆయిల్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పనిచేశారు.

డీసీసీబీ చైర్మన్‌ను కలిసిన పీఏసీఎస్ చైర్‌పర్సన్


తాతారావుతో సత్యనారాయణ

బుచ్చెయ్యపేట అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): డీసీసీబీ చైర్మన్ కోన తాతారావును తురకలపూడి పీఏసీఎస్ చైర్‌పర్సన్ కోట సత్యనారాయణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలశారు. పీఏసీసీ వార్షిక టర్నోవర్, లావాదేవీలు, సొసైటీల పరిధిలో పంటలు, సాగుతీరు వివరించారు. తమది వర్షాభావ ప్రాంతమని ఈ స్థితిలో రైతులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని. కోరారు.







సీజేఐపై దాడికి ఎమ్మార్పీఎస్ నిరసన


తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

చోడవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ గవాయ్‌పై దాడిని నిరసిస్తూ శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నేతలు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నేతలు శుక్రవారం స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన వ్యక్తితో పాటు, ఇందుకు ప్రేరేపించిన తెరవెనుక శక్తులపై సమగ్ర దర్యాప్తు జరిపించి బాధ్యులైన వారిపై కేసు నమోదు చేయాలని, సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.వెంకటరావు, జిల్లా అధ్యక్షుడు ఎలకా మల్లిబాబు, కె.రాజు, ఎలకా రాజు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.









సీజేఐపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోండి

మాడుగుల రూరల్: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారు రాజాకు వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు మోర్తా శ్రీనివాసు, ఎం.ఎం.దాసు, అప్పారావు పాల్గొన్నారు.





వరి పంటలో తెగుళ్ల పరిశీలన

దేవరాపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): వరి పంటను ఆశిస్తున్న తెగుళ్లను చెరకు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు శుక్రవారం పరిశీలించారు. మండలంలోని నాగయ్యపేట, కాశీపురం, రైవాడ, దేవరాపల్లి గ్రామాల్లో వ్యవసాయ అధికారి ఎల్.వై.కాంతమ్మ, చెరకు పరిశోధన శాస్త్ర వేత్తలు ఆదిలక్ష్మి, చంద్రశేఖర్, ఉమామహేశ్వరరావు పర్యటించారు. వరిపై సుడిదోమ, ఆకు, పొడ తెగుళ్లు ఆశిస్తున్నట్టు గుర్తించారు. యూరియా వాడకాన్ని తగ్గించాలని చెప్పారు. కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబానికి వెలుగు

గొలుగొండ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబానికి వెలుగని జడ్పీటీసీ సభ్యుడు సుర్ల వెంకటగిరిబాబు అన్నారు. వెలుగు కార్యాలయంలో శుక్రవారం జరిగిన పోషణ మాసోత్సవ ముగింపు సభలో ఆయన మాట్లాడారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయన్నారు. అంగన్‌వాడీ, కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం కరుణానిధి, స్థానిక సర్పంచ్ అప్పారావు, స్థానిక టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మధ్యలో నిలిచిన లారీతో తంటాలు


కూరుకుపోయిన బస్

రావికమతం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్‌ఈసీ రహదారిలో దాసరయ్యపాలెం వినాయక గుడి వద్ద శుక్రవారం సాయంత్రం నల్ల రాయి


నిలిచిపోయిన వాహనాలు

లోడుతో వస్తున్న లారీ మళ్లీ కూరుకుపోయింది. దీంతో రావికమతం నుంచి వయా గొంప, తట్టబంద-అనకాపల్లి ఇరువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అనకాపల్లి నుంచి క్రేన్లు వచ్చి లారీని పైకి తీశారు.

కాగా చాలా సంవత్సరాలుగా మరమ్మతులు లేక ఈ రహదారి గోతుల మయంగా మారింది. దీనికి తోడు పరిమితికి మించి బరువులతో భారీ వాహనాల రాకపోకలతో తరచూ గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతోంది. మేడివాడ వారపు సంత సమీపంలో శుక్రవారం సాయంత్రం ఆయిల్ ట్యాంకర్ అదుపు తప్పి రహదారి మార్జిన్‌లోకి దూసుకొచ్చేసింది. ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

అభివృద్ధి కోసం ముందుకురండి

చీడికాడ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధికి సర్పంచులు ముందుకు రావాలని ఎంపీడీవో హేమసుందరావు కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, కార్యదర్శులకు శుక్రవారం జరిగిన శిక్షణ శిబిరంలో ఆయన పలు సూచనలు చేశారు. ఈ శిబిరంలో డిప్యూటీ ఎంపీడీవో పట్నాలగోపి, టీవోటి సంతోశ్, పాల్గొన్నారు.



బాలికల హక్కులపై అవగాహన

నర్సీపట్నం అర్బన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బాలికల హక్కులపై అవగాహన పెంచుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎంపీడీవో ఉషశ్రీ, ఎంఈవో తలుపులు, సీడీపీవో రమణ,









పది దుకాణాలపై కేసులు

నాతవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నాతవరం, పాయకరావుపేట మండలాల్లో పది దుకాణాలపై కేసులు నమోదు చేసినట్టు తూనికలు,కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్ డి.అనురాధ తెలిపారు. శుక్రవారం నాతవరం కిరాణ, ఇతర షాపులల్లో సిబ్బందితో కలిసి ఆమె తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల్లో వస్తువుల తయారీ తేదీల్లో తేడాలు, చిరునామాలు లేకపోవడం తదితర విషయాలపై కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. ఎలక్ట్రానిక్ కాటాలు సక్రమంగా ఉన్నది లేనిది పరిశీలించారు. వ్యాపారులు ప్రతి ఏడాది వేయింగ్ మిషన్‌కు ముద్ర వేయించుకోవాలని, అలాగే తూకం రాళ్లకు రెండేళ్లకొకసారి ముద్ర వేయించుకోవాలని కోరారు.

వరహానదిలో వ్యక్తి గల్లంతు


పల్లి రామకృష్ణ

నర్సీపట్నం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): వరహా నదిలో వ్యక్తి ప్రమాదవశాత్తు జారి పడి గల్లంతయ్యారు. బలిఘట్టం గ్రామానికి చెందిన పల్లి రామకృష్ణ గురువారం సాయంత్రం గేదెలను తోలుకొని వరహానదికి వెళ్లాడు. గేదెలను శుభ్రం చేసే క్రమంలో ప్రమావశాత్తు నదిలో జారి పడ్డాడు. శుక్రవారం ఉదయం వరకు ఆచూకీ కనిపించలేదు. దీంతో రామకృష్ణ భార్య పల్లి మణి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అగ్నిమాపక సిబ్బంది గాలించినా ఆచూకీ దొరకలేదని బంధువులు తెలిపారు.

తాగునీటి పథకానికి శంకుస్థాపన

గొలుగొండ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): జమ్మవరంలో రూ.20 లక్షలతో చేపట్టనున్న తాగునీటి పథకానికి టీడీపీ నాయకులు శుక్రవారం శంకుస్థాపన చేపట్టారు. కశిమి పంచాయతీలో శివారు జమ్మవరం గ్రామానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో తాగునీటి సమస్యకు నిదులు మంజూరు చేసినట్లు గ్రామ టీడీపీ అధ్యక్షుడు కవల మహేశ్ తెలిపారు. దీంతో పది వేల లీటర్ల సామర్థ్యం గల తాగునీటి పథకం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈరె దేవీస్వరూపారాణి, టీడీపీ నాయకులు ఎ. మోహన్, కార్యదర్శి గారపాటి బాబూరావు, చిన్నఅప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను వినియోగించుకోండి

మాకవరపాలెం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కేంద్రం నాయీ బ్రహ్మణులకు ప్రవేశ పెట్టిన రుణ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.రామకృష్ణ అన్నారు. శుక్రవారం రాచపల్లి కామేశ్వరమ్మ గుడి వద్ద నాయీ బ్రహ్మణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం నాయీ బ్రహ్మణల కోసం రుణ పథకాలను ప్రవేశ పెట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజీపీ నాయకులు రాంబాబు, ఆంజనేయులు, జమీలు తదితరులు పాల్గొన్నారు.



ఉత్సాహంగా క్రీడా పోటీలు

నర్సీపట్నం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పెద బొడ్డేపల్లి రెసిడెన్సియల్ స్కూల్ ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను శుక్రవారం ఎంఈవోలు తలుపులు, నాగేంద్ర రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పెదబొడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాలీబాల్, ఖోఖోలో ఎంజేఎం బీసీ గురుకుల పాఠశాల, కబడ్డీలో కారుణ్య స్కూల్ విద్యార్థులు విజయం సాధించారు. అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ అచ్చియ్యమ్మ, పీడీ రమేశ్ పాల్గొన్నారు.

కృష్ణాదేవిపేట: ఏఎల్‌పురంలో హైస్కూల్‌లో మండలస్థాయి ఆటల పోటలు నిర్వహించారు. అండర్-14, 17 విభాగాల్లో జరిగిన పోటీల్లో సుమారు 400 మంది పాల్గొన్నారు. సర్పంచ్ లోచల సుజాత పోటీలను ప్రారంభిచి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు సత్యనారాయణ, కృష్ణప్రసాద్, పేరెంట్ కమిటీ చైర్మన్ లగుడు రాజు, టీడీపీ నాయకులు బొడ్డు జమీలు, చిటికెల చిట్టిబాబు, హెచ్ఎం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెం: మండల కేంద్రంలోని హైస్కూల్‌లో మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీడీవో చాయిసుధ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాకవరపాలెం, జి.కోడూరు,వజ్రగడ, బూరుగుపాలెం, గిడుతూరు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించినట్టు చెప్పారు. తహశీల్దార్ వెంకటరమణ, ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు, వైస్ ఎంపీపీ లక్ష్మి, మాకవరపాలెం ఉప సర్పంచ్ లాలం రాము, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

కె.కోటపాడు: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మండల స్థాయి ఆటల పోటీలను సర్పంచ్ ఎర్రంశెట్టి భవానీ ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మావతి, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీడికాడ: వరహాపురం హైస్కూల్‌లో మండల స్థాయి క్రీడాపోటీలను శుక్రవారం ఎంపీపీ కురచా జయమ్మ ప్రారంభించారు. ఎంఈవో బొంజుబాబు మాట్లాడుతూ 12 హైస్కూఅజ్ఞి నుంచి వచ్చిన క్రీడాకార్ఫుజీ పోటీలు జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బివి.రమణ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వరహామూర్తి, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	125.00
లైవ్ ధర	145.00
విత్ స్కిన్	260.00
స్కిన్ లెస్	270.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	545
విజయనగరం	549
శ్రీకాకుళం	549

వనరులపై దృష్టి సారించాలి

రావికమతం,అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాతీలు సొంతంగా నిధులు సమకూర్చుకునేలా సర్పంచులు, కార్యదర్శులు ప్రత్యేక దృష్టిసారించాలని ఎంపీడీవో మహేశ్ సూచించారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో శుక్రవారం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఒక రోజు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక సంఘం నిధులు, తలసరి గ్రాంట్‌ను వేతనాలు, అభివృద్ధి పనులకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. పారిశుధ్య పనులకు, తాగునీటి పథకాల నిర్వహణకు ఇంటి పన్నులు, వృత్తి పన్నులు సక్రమంగా వసూలు చేయాలని చెప్పారు. అన్నింటికి ప్రభుత్వంపైనే ఆధారపడితే కష్టమని, సొంతంగా నిధులు సమకేర్చుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు. దీనివల్ల పంచాయతీలలో ఏ విధమైన ఇబ్బందులు తలెత్తవన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

పంచాయతీ సెక్రటరీ



వింటేజ్ కపుల్ శివాజీ, లయ మరోసారి కలసి నటిస్తున్న చిత్రం నిర్మాణదశలో ఉంది. ఈటీవీ విన్‌తో కలసి శివాజీ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఆయన పంచాయతీ సెక్రటరీ శ్రీరామ్‌గా నటిస్తున్నారు. దీపావళి పండగ సందర్భంగా ఈ చిత్రం నుంచి శివాజీ లుక్ విడుదల చేశారు. తన కుటుంబంతో కలసి దీపావళి పండగ సెలబ్రేట్ చేసుకోవడానికి పటాసులు తీసుకెళుతున్న లుక్ అది. అన్యాయాన్ని సహించని వ్యక్తిగా, నిజాయతీపరుడిగా శివాజీ ఇందులో నటిస్తున్నారు. భార్యాబిడ్డలే అతని ప్రపంచం, వాళ్ల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా వెనుకాడని వ్యక్తి పాత్రలో శివాజీ అభినయం ఆసక్తికరంగా ఉంటుందని దర్శకుడు సుధీర్ శ్రీరామ్ చెప్పారు. చిత్రం టైటిల్, ఇతర విశేషాలు త్వరలో వెల్లడిస్తామన్నారు. అలీ, ధనరాజ్, ప్రిన్స్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

వంద శాతం హిట్ కొడతాం

సుధీర్ బాబు



సుధీర్ బాబు ప్రధాన పాత్రధారునిగా దర్శకద్వయం వెంకటేశ్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ తెరకెక్కిస్తోన్న చిత్రం 'జటాధర'. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన లభిస్తోంది. తాజాగా ప్రిన్స్ మహేశ్‌బాబు సోషల్ మీడియా వేదికగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్‌లో భూత పిశాచాలు, శాపగ్రస్త ఆలయాలు, ఆధ్యాత్మిక యుద్ధాలను కళ్లు తిప్పుకోలేని విధంగా చూపించారు. సుధీర్ బాబు నేలపై ఉన్న రక్తం తాగుతూ తపస్సులోకి వెళ్లే సన్నివేశం ఒళ్లు జలదరింపజేస్తుంది. భయానక సన్నివేశాలతో పాటు భారతీయ పురాణ వైభవాన్ని కూడా అద్భుతంగా తెరకెక్కించారు. అనంతరం నిర్వహించిన వేడుకలో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ 'ఈ సినిమాలో అద్భుతమైన కథ ఉంది. అంతకు మించిన భావోద్వేగాలుంటాయి. ధన పిశాచి పాత్రలో సోనాక్షి సిన్హా అదరగొట్టారు. ప్రేక్షకుల డబ్బులకు విలువ ఇచ్చినప్పుడు సినిమా వంద శాతం విజయం సాధిస్తుంది. 'జటాధర' కూడా వంద శాతం హిట్ కొడుతుంది. నవంబరు 7న కుటుంబ సభ్యులందర్నీ సినిమాకు తీసుకెళ్లండి' అని అన్నారు. నటి శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ 'చాలా రోజుల తర్వాత 'జటాధర'తో తెలుగులో నటించడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

సందేశాత్మకం

జాతీయ అవార్డు గ్రహీత నరసింహ నంది దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ప్రభుత్వ సారాయి దుకాణం'. డైవ నరేశ్ గౌడ, పరిగి స్రవంతి మల్లిక్ నిర్మిస్తున్నారు. చిత్రబృందం ఇటీవలే టీజర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'మా సినిమా ప్రచార చిత్రాలకు చక్కని స్పందన వచ్చింది. కథానుసారం తెలంగాణ యాసలో కొన్ని పాత్రలు పలికిన సంభాషణలను కొందరు విమర్శించారు, కానీ సినిమా ఎవరినీ కించపరిచేలా ఉండదు. సందేశాత్మకంగా ఉంటుంది' అని చెప్పారు. త్వరలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని దర్శకుడు తెలిపారు.



విజయం సాధించాం

సిద్ధు జొన్నలగడ్డ



"తెలుసు కదా' సినిమా చేయాలని అనుకున్నప్పుడు నా మనసులో ఒక భయం ఉండేది. ఆ భయం యాక్టర్‌గా కాదు రైటర్‌గా. ప్రతీ సన్నివేశంలో పంచులు లేకుండా ప్రేక్షకుల్ని మెప్పించగలమా అనే సందేహం ఉండేది. ఈ రోజు ఆ భయం పోయింది. థియేటర్ల ఎదుట హౌస్‌ఫుల్ బోర్డులు చూస్తుంటే మేము విజయం సాధించామనే ఆనందం కలిగింది. సినిమాకు అన్ని చోట్ల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని అన్నారు హీరో సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా నీరజ కోన తెరకెక్కించిన చిత్రం 'తెలుసు కదా'. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రెస్ మీట్ నిర్వహించింది. చిత్ర దర్శకురాలు నీరజ కోన మాట్లాడుతూ 'సినిమాకు వస్తున్న స్పందనను చూస్తుంటే చాలా ఎమోషనల్‌గా ఉంది. చిత్ర కథలో మేము కనెక్ట్ అయిన పాయింట్‌తో ప్రేక్షకులు కూడా అంతే అద్భుతంగా కనెక్ట్ అయ్యారు. మా నిర్మాతలు విశ్వ గారు, కృతి గారు, హీరో సిద్ధు, హీరోయిన్లు రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి, చిత్ర బృందం మొత్తానికి కృతజ్ఞతలు' అని అన్నారు. నటుడు వైవా హర్ష మాట్లాడుతూ 'మా చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని చెప్పారు.



అనుబంధాలను ఆవిష్కరించే చిత్రం

'నేను నటించే సినిమాలు చాలా బావుంటాయి అనే ఇమేజ్‌ను ప్రేక్షకుల దగ్గర తెచ్చుకోవాలనేదే నా ప్రయత్నం. అది 'కె-ర్యాంప్' చిత్రంతో పూర్తిగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. కుటుంబ అనుబంధాలను తెరపై గొప్పగా ఆవిష్కరించే చిత్రమిది' అని కిరణ్ అబ్బవరం అన్నారు. ఆయన కథానాయకుడిగా జైన్స్ నాని దర్శకత్వం వహించిన చిత్రం 'కె-ర్యాంప్'. రాజేశ్ దండా, శివ బొమ్మక్ నిర్మించారు. నేడు ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా శుక్రవారం చిత్రబృందం మీడియాతో ముచ్చటించింది. జైన్స్ నాని మాట్లాడుతూ 'మా సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే ప్రచార చిత్రాలతో మంచి ఆసక్తి ఏర్పడింది. ఈ సినిమాలో డైలాగ్స్ ప్రేక్షకులకు బాగా నచ్చాయి. వాటిని ప్రేక్షకులు చెబుతుంటే చాలా సంతోషంగా అనిపించింది. ప్రథమార్ధంలో ప్రేమకథ, ద్వితీయార్ధంలో కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటాయి' అని చెప్పారు.

కోరం లేక మునగపాక మండల సమావేశం వాయిదా



సమావేశం వాయిదా వేస్తున్నట్టు ప్రకటిస్తున్న ఎంపీడీవో ఉషారాణి

మునగపాక, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి) : కోరం లేక శుక్రవారం ఇక్కడ ఏర్పాటైన మునగపాక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం కావాల్సి ఉండగా, ఆ సమయానికి ఎంపీపీతో పాటు ఇద్దరు వైస్ ఎంపీపీలు మాత్రమే హాజరయ్యారు. 11.30 వరకు వేచి చూసినా మిగిలిన సభ్యులు రాకపోడంతో తాత్కాలికంగా వాయిదా వేసి మరోమారు 12 గంటల సమయంలో ప్రారంభించారు. ఆ సమయానికి మరో ఎంపీటీసీ సభ్యుడు విచ్చేశారు. దీంతో ఎంపీపీతో కలిసి ఆ సంఖ్య నాలుగుకు చేరింది. పదహారు మంది ఎంపీటీసీలకు గాను కేవలం నలుగురే హాజరు కావడంతో కోరం సరిపోలేదని ఎంపీడీవో ఎం.ఉషారాణి సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. హాజరు కానివారంతా వైసీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యులే. ఈ సమావేశానికి ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామిసత్యనారాయణ, వైస్ ఎంపీపీలు బోజా వెంకటలక్ష్మి, చిందాడ దేవి, ఎంపీటీసీ పాలిపిని శ్రీనుతో పాటు పలువురు సర్పంచులు హాజరయ్యారు. కారణాలు ఏమైనప్పటికీ సమస్యల పరిష్కార వేదికైన ఇటువంటి సమావేశాలకు సభ్యులు హాజరు కాకపోవడంపై పలువురు మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా అయితే సమస్యలు అధికారుల దృష్టికి ఎలా వెళతాయని చర్చించుకోవడం కనిపించింది.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

▸▸ మునగపాకలో ఎమ్మెల్యే విజయ్‌కుమార్, ఎలమంచిలి పట్టణం కొత్తపేట పాఠశాలలో చైర్‌పర్సన్ రమాకుమారి ప్రారంభం



మునగపాక జడ్పీ పాఠశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుందరపు

మునగపాక, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి) : క్రీడా రంగం అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. ఇక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అంతకుముందు ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఆడారి సూర్యచంద్రరామారావు, కూటమి నాయకులు దాడి ముసిలినాయుడు, పెంటకోట విజయ్, టెక్కలి పరశురాం, బొడ్డేడ అప్పలనాయుడు, ఆడారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో...

ఎలమంచిలి : విద్యతో పాటు క్రీడా రంగంలో రాణిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చునని మునిసిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు శ్రీనుఅన్నారు. పట్టణంలోని కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. స్నేహ పూర్వక వాతావరణంలో క్రీడలు సాగాలన్నారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ పోటీల్లో పదకొండ పాఠశాలల నుంచి సుమారు 250 మంది విద్యార్థులు తలపడుతున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైవీ రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కరణం రవి కుమార్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కొఠారు కళావతి, పీఈటీలు కె.రాజు, మూర్తి, నానాజీ, సూర్యప్రకాశ్, ఇందిర, విజయ తదితరులు పాల్గొన్నారు.



రాంబిల్లి పాఠశాలలో కబడ్డీలో ఉత్సాహంగా తలపడుతున్న విద్యార్థులు



కొత్తపేటలో పోటీల ప్రారంభోత్సవంలో చైర్‌పర్సన్ రమాకుమారి

రాంబిల్లి హైస్కూల్ ఆవరణలో...

రాంబిల్లి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రం రాంబిల్లి హైస్కూల్ ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఎంఈవోలు ఎం.సూర్యారావు వి.సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, షాట్‌పుట్, లాంగ్‌జంప్ పోటీలు జరగనున్నారు. రాంబిల్లి, దిమిలి, పంచదార్ల, కొత్తపట్నం, పెదకలవలాపల్లి, లాలంకోడూరు హైస్కూళ్లకు చెందిన విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా తలపడుతున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఖగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్త ఉపాధ్యాయులకు సాదర స్వాగతం



ఎలమంచిలిలో ఉపాధ్యాయులకు డైరీలను అందజేస్తున్న ఏపీటీఎఫ్ ప్రతినిధులు

ఎలమంచిలి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : డీఎస్సీ 2025 ద్వారా ఎంపికై శిక్షణ అనంతరం వారికి కేటాయించిన పాఠశాలలకు విచ్చేసిన కొత్త ఉపాధ్యాయులకు ఏపీటీఎఫ్ ఎలమంచిలి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘన స్వాగతం పలికారు. పెదపల్లి, కొత్తపేట, సోమలింగపాలెం ఆర్ఎస్ రోడ్డు, జంపపాలెంలలో పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు రాగా, వారికి ఫెడరేషన్ ప్రతినిధులు మల్లిపాటి సత్యనారాయణ, బి.సత్యనారాయణ, వై.సత్యారావు, పి.అప్పారావు తదితరులు సర్వీస్ రిజిస్టర్, డైరీలను అందజేసి అభినందనలు తెలిపారు. అలాగే, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా కొత్తగా విచ్చేసిన వారికి స్వాగతం పలికారు.

ఏటికొప్పాకలో వైసీపీ కోటి సంతకాల సేకరణ

ఎలమంచిలి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మేజర్ పంచాయతీ ఏటికొప్పాకలో వైసీపీ నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఉద్దండం త్రినాథరావు, సీనియర్ నాయకుడు చింతలపాటి రాజబాబు మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు చెప్పారు. స్థానిక నేతలతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. నాయకులు సేనాపతి రాము, మైలారు శ్రీనివాసరావు, కరణం రవి తదితరులు పాల్గొన్నారు.

'ఆర్మీలో ప్రవేశానికి ఔత్సాహికులకు శిక్షణ'



ఎన్‌సీసీ కెడెట్లతో కల్నల్ బద్రి

అచ్యుతాపురం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఎన్‌సీసీ కెడెట్లతో పాటు ఆసక్తి గల విద్యార్థులు ఆర్మీలో ప్రవేశం పొందేందుకు శిక్షణ ఇవ్వనున్నట్టు ఆంధ్ర కంపోటిక్ రెజిమెంట్ ఎన్‌సీసీ ఆఫీసర్ కల్నల్ బద్రి తెలిపారు. ఇక్కడి ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ కెడెట్లు, విద్యార్థులను కలిసి మాట్లాడారు. దేహదారుఢ్యం, మెడికల్ ఫిట్‌నెస్ తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఎన్‌సీసీలో చేరే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఉన్నత చదువుల్లో చేరేందుకు, రక్షణ రంగంలో ఉద్యోగాల్లో ప్రత్యేక కోటా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి విద్యా సంస్థల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఎన్‌సీసీ ఆఫీసర్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎలమంచిలి మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

ఎలమంచిలి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి మునిసిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుందని కమిషనర్ ప్రసాదరాజు తెలిపారు. చైర్‌పర్సన్ రమాకుమారి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించనున్నట్టు వివరించారు. అలాగే, అజెండాలోని అంశాలపై తీర్మానం జరుగుతుందన్నారు. సభ్యులతో పాటు ఆయా శాఖల అధికారులు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

'ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి'



ఆక్వా రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

రాంబిల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. హరిపురం జనసేన పార్టీ కేంద్రీయ కార్యాలయంలో శుక్రవారం ఆక్వా రైతులతో ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ సమస్య అధికంగా ఉందని పలువురు తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్ విద్యుత్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకుంటుందని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వి.దినేబాబు, పప్పల నూకన్నదొరతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ఆక్వా రైతులు పాల్గొన్నారు.

సహకార రైతులకు డివిడెండ్ పంపిణీ

మునగపాక, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి చెందిన 3,664 మంది రైతులకు డివిడెండ్ పంపిణీ చేస్తున్నట్టు చైర్‌పర్సన్ విల్లూరి నూకనర్సింగరావు తెలిపారు. సంస్థ కార్యాలయం ఆవరణలో శుక్రవారం రూ.4.79 లక్షల డివిడెండ్ పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. నిరంతరం రైతులకు సేవలందిస్తూ వారికి అందుబాటులో ఉంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సభ్యుడు పాలిపిని రాము, కూటమి నాయకులు డొక్కా నాగభూషణం, దాడి ముసిలినాయుడు, పెంటకోట విజయ్, టెక్కలి పరశురామ్, దాడి శివ, సీఈవో పెంటకోట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

22న రగ్బీ పోటీలకు బాలికల జట్టు ఎంపిక

అచ్యుతాపురం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని భోగాపురంలో గల క్రీడా మైదానంలో ఈ నెల 22న ఖేలో ఇండియా రగ్బీ పోటీలకు బాలికల విభాగంలో జట్టు ఎంపిక జరుగుతుందని జిల్లా గౌరవాధ్యక్షుడు కూండ్రపు వెంకునాయుడు తెలిపారు. 18 సంవత్సరాలలోపు బాలికలను ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన వారు ఈనెల 25న గుంటూరు అరవింద సీబీఎస్‌సీ ప్లే గ్రౌండ్‌లో జరిగే పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. అక్కడ ప్రతిభ చూపే క్రీడాకారిణులు నవంబరు 25, 26 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే సౌత్ ఇండియా లీగ్ పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 88861 41984 నంబరులో సంప్రదించాల్సిందిగా కోరారు.

ఎన్ఎంఎంఎస్ టెస్ట్‌కు హాజరయ్యే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులు

అచ్యుతాపురం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షకు హాజరయే విద్యార్థులకు ఇక్కడి ఉన్నత పాఠశాలో శుక్రవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.లక్ష్మణరావు దీనిని రూపొందించినట్టు వేదిక ప్రతినిధి మారిశెట్టి వెంకట అప్పారావు తెలిపారు. ఈ బుక్‌ను మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో అందజేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద రవి, ఎం.పద్మావతి, కల్పన, మారెశెట్టి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆదాయ వనరుల పెంపునకు కృషి

▸▸ ఎంపీడీవో విజయలక్ష్మి



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయలక్ష్మి

పాయకరావుపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పంచాయతీల్లో ఆదాయ వనరులు మరింత పెంచేందుకు సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపీడీవో పి.విజయలక్ష్మి సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో శుక్రవారం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇళ్లు, కుళాయి పన్నులు, వివిధ లైసెన్స్ ఫీజులు ఎప్పటికప్పుడు వసూలు చేయాలన్నారు. ఇళ్ల ప్లాన్లు, లేఅవుట్ల అభివృద్ధి ద్వారా వచ్చే ఆదాయం నిబంధనల ప్రకారం వసూలు చేయాలని సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో కె.డేవిడ్, పంచాయతీ కార్యదర్శి వైవీ.సత్యనారాయణ పంచాయతీల్లో విధులు, పారిశుధ్యం, తాగునీరు, వీధిలైట్ల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో...

నక్కపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల్లో సొంత ఆదాయ వనరులను ఎలా పెంపొందించుకోవాలనే అంశంపై సర్పంచులు, కార్యదర్శులకు శుక్రవారం శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో డీ సీతారామరాజు, సహజ సిద్ధమైన వనరులు, సంపద కేంద్రాల్లో సేంద్రియ ఎరువుల ఉత్పత్తులతో పంచాయతీ ఆదాయాలను ఎలా వృద్ధి చేసుకోవాలో వివరించారు. తద్వారా గ్రామాలభివృద్ధికి పాటుపడే అవకాశం వుంటుందని చెప్పారు.డిప్యూటీ ఎంపీడీవో కె.చలపతిరావు మాట్లాడుతూ పంచాయతీ సర్పంచ్‌లు, సెక్రటరీలు గ్రామస్తులను, యువతను సమన్వయపర్చుకుని పంచాయతీ వనరులను సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. అవసరమైతే ఎన్‌జీవోల సహకారం తీసుకోవాలన్నారు. అంతకుముందు ఎన్.నర్సాపురం గ్రామంలో శానిటేషన్ పనులను తనిఖీ చేశారు. డోర్ టూ డోర్ తడి, పొడి చెత్త సేకరణ పద్ధతిని పరిశీలించారు.

సీజేఐపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి

పాయకరావుపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్.గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ గంపల చినరాజు ఆధ్వర్యంలో పలువురు నాయకులు శుక్రవారం తహశీల్దార్ ఎస్ఏ.మహేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గంపల సుబ్బారావు, సలికే గోవిందరావు, కుందూరు కుమార్, ఏడిద అజయ్, సలికే అప్పలకొండ, మేమగిరి ప్రసాద్, సలికే గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

పది దుకాణాలపై కేసులు

నాతవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నాతవరం, పాయకరావుపేట మండలాల్లో పది దుకాణాలపై కేసులు నమోదు చేసినట్టు తూనికలు,కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్ డి.అనురాధ తెలిపారు. శుక్రవారం నాతవరం కిరాణ, ఇతర షాపులల్లో సిబ్బందితో కలిసి ఆమె తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల్లో వస్తువుల తయారీ తేదీల్లో తేడాలు, చిరునామాలు లేకపోవడం తదితర విషయాలపై కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. ఎలక్ట్రానిక్ కాటాలు సక్రమంగా ఉన్నది లేనిది పరిశీలించారు.

మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

పాయకరావుపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శుక్రవారం మండల స్థాయి ఆటల పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ పోటీలను టీడీపీ మండల అధ్యక్షుడు చించెలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్ తదితరులు ప్రారంభించారు. సాయంత్రం వరకు అండర్-14, అండర్-17 బాలురు విభాగాల్లో జరిగిన వాలీబాల్, కబడ్డీ, కోకో, షటిల్, చెస్, యోగా, అథ్లెటిక్స్ పోటీల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్ని ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఎంఈవో-2 జి.రమేశ్‌బాబు మాట్లాడుతూ శనివారం జరిగే బాలికల పోటీల్లో విజేతలు నర్సీపట్నంలో డివిజన్ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడల మండల కో-ఆర్డినేటర్ వైడీ.శ్యాంకుమార్, కూటమి నాయకులు మజ్జూరి నారాయణరావు, గూటూరు శ్రీను, పల్లా విలియంకేరి, కలిగట్ల శ్రీనివాసరావు, గొల్లపల్లి నాగు, ఆది, ఇంజరపు సూరిబాబు, కువల కుమార్ పాల్గొన్నారు.

నక్కపల్లిలో..

నక్కపలి: మండలంలోని గొడిచెర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఎంఈవోలు నరేశ్, నాగన్నదొర, హెచ్‌ఎం ఎస్‌బీవీ సత్యకుమార్, టీడీపీ నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్ పోటీలు ప్రారంభించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలను విజయంతం చేసేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీల్లో గెలుపోటములు సాధన ఎంతో అవసరమన్నారు. బాలుర విభాగానికి సంబంధించి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను నిర్వహించారు. గొడిచెర్ల హైస్కూల్ పీడీ ఎం.లోవకృష్ణ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, పీఏసీఎస్ చైర్ పర్సన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ వైస్ ఎంపీపీ వి.రమణ, సీనియర్ హెచ్‌ఎం వేమగిరి నూకరాజు, కూటమి నాయకులు కోసూరి శ్రీను, వెలగా శ్రీను ,నానేపల్లి రాఘవులు, సుధాకర్, ఎస్.రత్నాజీ, షేక్ మున్నీషాబేగం తదితరులు పాల్గొన్నారు.





పాయకరావుపేటలో ఆటల పోటీలను ప్రారంభిస్తున్న తోట నగేశ్.... ఎస్.రాయవరంలో వాలీబాల్ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

కోటవురట్లలో...

కోటవురట్ల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. హెచ్‌ఎం సుకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలను టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, పార్టీ నేత జానకి శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాశీనాయుడు మాట్లాడుతూ ఆటల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. మొదటి రోజు అండర్-13, అండర్-17 విభాగాల్లో బాల, బాలికలకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ నిర్వహించగా ఆరు పాఠశాలల నుంచి సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిల్‌కమార్, ఎంపీటీసీ సభ్యుడు బాబు, పీఈటీలు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

కొరుప్రోలు ఉన్నత పాఠశాలలో..

ఎస్. రాయవరం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మండలస్థాయి క్రీడా పోటీలు కొరుప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు కప్పల ప్రసాద్ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. డిప్యూటీ డీఈవో అప్పారావుతో పాటు స్థానిక నాయకులు ప్రారంభించారు. తొలిరోజు అండర్- 14, 17 బాలికల విభాగంలో జరిగిన ఈ పోటీల్లో మండలంలోని 17 పాఠశాలలకు చెందిన 350 బాలికలు హాజరయ్యారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, చెస్, యోగా, అథ్లెటిక్స్ పోటీల్లో ఉత్సాహంగా తలపడుతున్నారు. కబడ్డీ అండర్ 14 విభాగంలో మొదటి స్థానం కొరుప్రోలు పాఠశాల బాలికలు, ద్వితీయ స్థానం చినగుమ్ములూరు బాలికలు నిలిచారు. కబడ్డీ అండర్ 17లో మొదటి స్థానం దార్లపూడి, ద్వితీయ స్థానం చినగుమ్ములూరు, ఖోఖో అండర్ 14 విభాగంలో మొదటి స్థానం చినగుమ్ములూరు, ద్వితీయ స్థానం పెదఉప్పలం, వాలీబాల్ అండర్17 విభాగంలో మొదటి స్థానం పెదగుమ్ములూరు, ద్వితీయ స్థానంలో వమ్మవరం పాఠశాలకు చెందిన విద్యార్థినిలు నిలిచారు. శనివారం నిర్వహించనున్న పోటీల్లో 350బాలురు పాల్గొంటారని హెచ్‌ఎం తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్, లోవరాజు, అమోరయ్య సమక్షంలో నిర్వహించారు. తొలుత టీడీపీ మండల అధ్యక్షుడు అమలకంటి అబ ద్ధం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఉపాధ్యాయులు నానాజీ, సత్యనారాయణ, రమేష్, వరలక్ష్మి, శారద, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

టెండర్ల నోటిఫికేషన్ రద్దు చేయాలి

ఎస్. రాయవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నక్కపల్లి మండలం, రాజయ్యపేటలో ఏర్పాటు చేస్తున్న బల్క్ డ్రగ్ పార్కు కంపెనీకు సంబంధించిన వ్యర్థ జలాలు, రసాయన జలాలను సముద్రంలోకి వదలడం కోసం ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ పిలిచిన టెండర్ల నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం అప్పలరాజు డిమాండ్ చేశారు. మండలంలోని ధర్మవరం అగ్రహారంలో శుక్రవారం అప్పలరాజు రాజయ్యపేట మత్స్యకారుల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు చేయొద్దంటూ గత 35 రోజులుగా రాజయ్యపేట మత్స్యకారులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు వై.నగేశ్, సీహెచ్ సోమేశ్, బి.నూకరాజు, టి.మాధవ, కె.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.




మత్స్యకార నాయకులతో కలిసి మాట్లాడుతున్న అప్పలరాజు

చిత్రలేఖనం పోటీల్లో చైత్రిని ప్రతిభ

▸▸ గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అభినందనలు





సూపర్ జీఎస్‌టీ-సూపర్ సేవింగ్స్‌పై చైత్రిని వేసిన ఆర్ట్... బాలికను అభినందిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

నక్కపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సూపర్ జీఎస్‌టీ 2.0 చిత్రలేఖనం పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి నక్కపల్లి బాలికోన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని కె.చైత్రిని ప్రతిభ చాటింది. మండల స్థాయిలో విజేతగా నిలిచిన చైత్రిని, ఇటీవల కశింకోటలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లోనూ ప్రథమ స్థానం సాధించింది. అనంతరం 13 ఉమ్మడి జిల్లాల నుంచి 13 మంది బాలికలను ఎంపిక చయగా, సూపర్ జీఎస్‌టీ-సూపర్ సేవింగ్ అనే అంశంపై చైత్రిని వేసిన పెయింటింగ్ ఆలోచింపజేసింది. దీంతో బాలికను విద్యా శాఖ ఆర్‌జేడీ విజయ్ భాస్కర్ గురువారం నేరుగా కర్నూలు తీసుకెళ్లారు. అక్కడ గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేశ్ చైత్రినిని రూపొందించిన పెయింటింగ్‌ను చూసి అభినందించారు. శుక్రవారం అమరావతిలో సీఎం చంద్రబాబునాయుడుకు చైత్రిని వేసిన చిత్రలేఖనం చూపించగా, ఆయన కూడా అభినందించినట్టు ఉపాధ్యాయులు చెప్పారు.

ఘనంగా బాలికా దినోత్సవం

పాయకరావుపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజన్ లలిత బాల్య వివాహాల నిర్మూలన, సైబర్ సెక్యూరిటీ, రక్త హీనత, లైంగిక సమానత్వం, సామాజిక బాధ్యత, స్వీయ రక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన పోటీల్లో విజేతలకు ఎంపీపీ పార్వతి, కూటమి నాయకులు చించెలపు ప్రదీప్, యాళ్ల వరహాలబాబు, తోట నగేశ్, పి.చిట్టిబాబు, ఎం.నారాయణరావు, పల్లా విలియంకేరి, జి.శ్రీను, శ్రీనివాసరావు బహుమతులు పంపిణీ చేశారు.

వరహానదిలో వ్యక్తి గల్లంతు

నర్సీపట్నం, అక్టోబరు 17 (ఆంధ్ర జ్యోతి): వరహా నదిలో వ్యక్తి ప్రమాద వశాత్తు జారి పడి గల్లంతయ్యారు. బలిఘట్టం గ్రామానికి చెందిన పల్లి రామకృష్ణ గురువారం సాయంత్రం గేదెలను తోలుకొని వరహానదికి వెళ్లాడు. గేదెలను శుభ్రం చేసే క్రమంలో ప్రమావశాత్తు నదిలో జారి పడ్డాడు. దీంతో శుక్రవారం ఉదయం వరకు ఆచూకీ కనిపించలేదు. రామకృష్ణ భార్య పల్లి మణి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వరి పంటలో తెగుళ్ల పరిశీలన

దేవరాపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): వరి పంటను ఆశిస్తున్న తెగుళ్లను చెరకు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు శుక్రవారం పరిశీలించారు. మండలంలోని నాగయ్యపేట, కాశీపురం, రైవాడ, దేవరాపల్లి గ్రామాల్లో వ్యవసాయ అధికారి ఎల్.వై.కాంతమ్మ, చెరకు పరిశోధన శాస్త్ర వేత్తలు ఆదిలక్ష్మి, చంద్రశేఖర్, ఉమామహేశ్వరరావు పర్యటించారు. వరిపై సుడిదోమ, ఆకు, పొడ తెగుళ్లు ఆశిస్తున్నట్టు గుర్తించారు. యూరియా వాడకాన్ని తగ్గించాలని చెప్పారు. కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబానికి వెలుగు

గొలుగొండ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబానికి వెలుగని జడ్పీటీసీ సభ్యుడు సుర్ల వెంకటగిరిబాబు అన్నారు. వెలుగు కార్యాలయంలో శుక్రవారం జరిగిన పోషణ మాసోత్సవ ముగింపు సభలో ఆయన మాట్లాడారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయన్నారు. అంగన్‌వాడీ, కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం కరుణానిధి, స్థానిక సర్పంచ్ అప్పారావు, స్థానిక టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మధ్యలో నిలిచిన లారీతో తంటాలు



కూరుకుపోయిన బస్

రావికమతం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్‌ఈసీ రహదారిలో దాసరయ్యపాలెం వినాయక గుడి వద్ద శుక్రవారం సాయంత్రం నల్ల రాయి



నిలిచిపోయిన వాహనాలు

లోడుతో వస్తున్న లారీ మళ్లీ కూరుకుపోయింది. దీంతో రావికమతం నుంచి వయా గొంప, తట్టబంద-అనకాపల్లి ఇరువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అనకాపల్లి నుంచి క్రేన్ను వచ్చి లారీని పైకి తీశారు.

కాగా చాలా సంవత్సరాలుగా మరమ్మతులు లేక ఈ రహదారి గోతుల మయంగా మారింది. దీనికి తోడు పరిమితికి మించి బరువులతో భారీ వాహనాల రాకపోకలతో తరచూ గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతోంది. మేడివాడ వారపు సంత సమీపంలో శుక్రవారం సాయంత్రం ఆయిల్ ట్యాంకర్ అదుపు తప్పి రహదారి మార్జిన్‌లోకి దూసుకొచ్చేసింది. ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

అభివృద్ధి కోసం ముందుకురండి

చీడికాడ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధికి సర్పంచులు ముందుకు రావాలని ఎంపీడీవో హేమసుందర్రావు కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, కార్యదర్శులకు శుక్రవారం జరిగిన శిక్షణ శిబిరంలో ఆయన పలు సూచనలు చేశారు. ఈ శిబిరంలో డిప్యూటీ ఎంపీడీవో పట్నాలగోపి, టివోటి సంతోశ్, పాల్గొన్నారు.

బాలికల హక్కులపై అవగాహన

నర్సీపట్నం అర్బన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బాలికల హక్కులపై అవగాహన పెంచుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎంపీడీవో ఉషశ్రీ, ఎంఈవో తలుపులు, సీడీపీవో రమణ,











పది దుకాణాలపై కేసులు

నాతవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నాతవరం, పాయకరావుపేట మండలాల్లో పది దుకాణాలపై కేసులు నమోదు చేసినట్టు తూనికలు,కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్ డి.అనురాధ తెలిపారు. శుక్రవారం నాతవరం కిరాణ, ఇతర షాపులల్లో సిబ్బందితో కలిసి ఆమె తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల్లో వస్తువుల తయారీ తేదీల్లో తేడాలు, చిరునామాలు లేకపోవడం తదితర విషయాలపై కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. ఎలక్ట్రానిక్ కాటాలు సక్రమంగా ఉన్నది లేనిది పరిశీలించారు. వ్యాపారులు ప్రతి ఏడాది వేయింగ్ మిషన్‌కు ముద్ర వేయించుకోవాలని, అలాగే తూకం రాళ్లకు రెండేళ్లకొకసారి ముద్ర వేయించుకోవాలని కోరారు.

వరహానదిలో వ్యక్తి గల్లంతు

నర్సీపట్నం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): వరహా నదిలో వ్యక్తి ప్రమాదవశాత్తు జారి పడి గల్లంతయ్యారు. బలిఘట్టం గ్రామానికి చెందిన పల్లి రామకృష్ణ గురువారం సాయంత్రం గేదెలను తోలుకొని వరహానదికి వెళ్లాడు. గేదెలను శుభ్రం చేసే క్రమంలో ప్రమావశాత్తు నదిలో జారి పడ్డాడు. శుక్రవారం ఉదయం వరకు ఆచూకీ కనిపించలేదు. దీంతో రామకృష్ణ భార్య పల్లి మణి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అగ్నిమాపక సిబ్బంది గాలించినా ఆచూకీ దొరకలేదని బంధువులు తెలిపారు.



పల్లి రామకృష్ణ

తాగునీటి పథకానికి శంకుస్థాపన

గొలుగొండ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): జమ్మవరంలో రూ.20 లక్షలతో చేపట్టనున్న తాగునీటి పథకానికి టీడీపీ నాయకులు శుక్రవారం శంకుస్థాపన చేపట్టారు. కశిమి పంచాయతీలో శివారు జమ్మవరం గ్రామానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో తాగునీటి సమస్యకు నిదులు మంజూరు చేసినట్లు గ్రామ టీడీపీ అధ్యక్షుడు కవల మహేశ్ తెలిపారు. దీంతో పది వేల లీటర్ల సామర్థ్యం గల తాగునీటి పథకం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈరె దేవీస్వరూపారాణి, టీడీపీ నాయకులు ఎ. మోహన్, కార్యదర్శి గారపాటి బాబూరావు, చిన్నఅప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను వినియోగించుకోండి

మాకవరపాలెం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కేంద్రం నాయీ బ్రహ్మణులకు ప్రవేశ పెట్టిన రుణ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.రామకృష్ణ అన్నారు. శుక్రవారం రాచపల్లి కామేశ్వరమ్మ గుడి వద్ద నాయీ బ్రహ్మణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం నాయీ బ్రహ్మణల కోసం రుణ పథకాలను ప్రవేశ పెట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాంబాబు, ఆంజనేయులు, జమీలు తదితరులు పాల్గొన్నారు.





ఉత్సాహంగా క్రీడా పోటీలు

నర్సీపట్నం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పెద బొడ్డేపల్లి రెసిడెన్సియల్ స్కూల్ ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను శుక్రవారం ఎంఈవోలు తలుపులు, నాగేంద్ర రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పెదబొడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాలీబాల్, ఖోఖోలో ఎంజేఎం బీసీ గురుకుల పాఠశాల, కబడ్డీలో కారుణ్య స్కూల్ విద్యార్థులు విజయం సాధించారు. అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ అచ్చియ్యమ్మ, పీడీ రమేశ్ పాల్గొన్నారు.

కృష్ణాదేవిపేట: ఏఎల్‌పురంలో హైస్కూల్‌లో మండలస్థాయి ఆటల పోటలు నిర్వహించారు. అండర్-14, 17 విభాగాల్లో జరిగిన పోటీల్లో సుమారు 400 మంది పాల్గొన్నారు. సర్పంచ్ లోచల సుజాత పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు సత్యనారాయణ, కృష్ణప్రసాద్, పేరెంట్ కమిటీ చైర్మన్ లగుడు రాజు, టీడీపీ నాయకులు బొడ్డు జమీలు, చిటికెల చిట్టిబాబు, హెచ్‌ఎం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెం: మండల కేంద్రంలోని హైస్కూల్‌లో మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీడీవో చాయిసుధ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాకవరపాలెం, జి.కోడూరు,వజ్రగడ, బూరుగుపాలెం, గిడుతూరు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించినట్టు చెప్పారు. తహశీల్దార్ వెంకటరమణ, ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు, వైస్ ఎంపీపీ లక్ష్మి, మాకవరపాలెం ఉప సర్పంచ్ లాలం రాము, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

కె.కోటపాడు: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మండల స్థాయి ఆటల పోటీలను సర్పంచ్ ఎర్రంశెట్టి భవానీ ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మావతి, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీడికాడ: వరహాపురం హైస్కూల్‌లో మండల స్థాయి క్రీడాపోటీలను శుక్రవారం ఎంపీపీ కురచా జయమ్మ ప్రారంభించారు. ఎంఈవో బొంజుబాబు మాట్లాడుతూ 12 హైస్కూళ్ల నుంచి వచ్చిన క్రీడాకారుజీ పోటీలు జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బివి.రమణ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వరహామూర్తి, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	125.00
లైవ్ ధర	145.00
విత్ స్కిన్	260.00
స్కిన్ లెస్	270.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	545
విజయనగరం	549
శ్రీకాకుళం	549





వనరులపై దృష్టి సారించాలి

రావికమతం,అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాతీలు సొంతంగా నిధులు సమకూర్చుకునేలా సర్పంచులు, కార్యదర్శులు ప్రత్యేక దృష్టిసారించాలని ఎంపీడీవో మహేశ్ సూచించారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో శుక్రవారం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఒక రోజు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక సంఘం నిధులు, తలసరి గ్రాంట్‌ను వేతనాలు, అభివృద్ధి పనులకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. పారిశుధ్య పనులకు, తాగునీటి పథకాల నిర్వహణకు ఇంటి పన్నులు, వృత్తి పన్నులు సక్రమంగా వసూలు చేయాలని చెప్పారు. అన్నింటికి ప్రభుత్వంపైనే ఆధారపడితే కష్టమని, సొంతంగా నిధులు సమకూర్చుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు. దీనివల్ల పంచాయతీలలో ఏ విధమైన ఇబ్బందులు తలెత్తవన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

పంచాయతీ సెక్రటరీ



వింటేజ్ కపుల్ శివాజీ, లయ మరోసారి కలసి నటిస్తున్న చిత్రం నిర్మాణదశలో ఉంది. ఈటీవీ విన్‌తో కలసి శివాజీ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఆయన పంచాయతీ సెక్రటరీ శ్రీరామ్‌గా నటిస్తున్నారు. దీపావళి పండగ సందర్భంగా ఈ చిత్రం నుంచి శివాజీ లుక్ విడుదల చేశారు. తన కుటుంబంతో కలసి దీపావళి పండగ సెలబ్రేట్ చేసుకోవడానికి పటాసులు తీసుకెళుతున్న లుక్ అది. అన్యాయాన్ని సహించని వ్యక్తిగా, నిజాయతీపరుడిగా శివాజీ ఇందులో నటిస్తున్నారు. భార్యాబిడ్డలే అతని ప్రపంచం, వాళ్ల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా వెనుకాడని వ్యక్తి పాత్రలో శివాజీ అభినయం ఆసక్తికరంగా ఉంటుందని దర్శకుడు సుధీర్ శ్రీరామ్ చెప్పారు. చిత్రం టైటిల్, ఇతర విశేషాలు త్వరలో వెల్లడిస్తామన్నారు. అలీ, ధనరాజ్, ప్రిన్స్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

వంద శాతం హిట్ కొడతాం

సుధీర్ బాబు



సుధీర్ బాబు ప్రధాన పాత్రధారునిగా దర్శకద్వయం వెంకటేశ్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ తెరకెక్కిస్తోన్న చిత్రం 'జటాధర'. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన లభిస్తోంది. తాజాగా ప్రిన్స్ మహేశ్‌బాబు సోషల్ మీడియా వేదికగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్‌లో భూత పిశాచాలు, శాపగ్రస్త ఆలయాలు, ఆధ్యాత్మిక యుద్ధాలను కళ్లు తిప్పుకోలేని విధంగా చూపించారు. సుధీర్ బాబు నేలపై ఉన్న రక్తం తాగుతూ తపస్సులోకి వెళ్లే సన్నివేశం ఒళ్లు జలదరింపజేస్తుంది. భయానక సన్నివేశాలతో పాటు భారతీయ పురాణ వైభవాన్ని కూడా అద్భుతంగా తెరకెక్కించారు. అనంతరం నిర్వహించిన వేడుకలో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ 'ఈ సినిమాలో అద్భుతమైన కథ ఉంది. అంతకు మించిన భావోద్వేగాలుంటాయి. ధన పిశాచి పాత్రలో సోనాక్షి సిన్హా అదరగొట్టారు. ప్రేక్షకుల డబ్బులకు విలువ ఇచ్చినప్పుడు సినిమా వంద శాతం విజయం సాధిస్తుంది. 'జటాధర' కూడా వంద శాతం హిట్ కొడుతుంది. నవంబరు 7న కుటుంబ సభ్యులందర్నీ సినిమాకు తీసుకెళ్లండి' అని అన్నారు. నటి శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ 'చాలా రోజుల తర్వాత 'జటాధర'తో తెలుగులో నటించడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

సందేశాత్మకం

జాతీయ అవార్డు గ్రహీత నరసింహ నంది దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ప్రభుత్వ సారాయి దుకాణం'. డైవ నరేశ్ గౌడ, పరిగి స్రవంతి మల్లిక్ నిర్మిస్తున్నారు. చిత్రబృందం ఇటీవలే టీజర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'మా సినిమా ప్రచార చిత్రాలకు చక్కని స్పందన వచ్చింది. కథానుసారం తెలంగాణ యాసలో కొన్ని పాత్రలు పలికిన సంభాషణలను కొందరు విమర్శించారు, కానీ సినిమా ఎవరినీ కించపరిచేలా ఉండదు. సందేశాత్మకంగా ఉంటుంది' అని చెప్పారు. త్వరలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని దర్శకుడు తెలిపారు.



విజయం సాధించాం

సిద్ధు జొన్నలగడ్డ



"తెలుసు కదా' సినిమా చేయాలని అనుకున్నప్పుడు నా మనసులో ఒక భయం ఉండేది. ఆ భయం యాక్టర్‌గా కాదు రైటర్‌గా. ప్రతీ సన్నివేశంలో పంచులు లేకుండా ప్రేక్షకుల్ని మెప్పించగలమా అనే సందేహం ఉండేది. ఈ రోజు ఆ భయం పోయింది. థియేటర్ల ఎదుట హౌస్‌ఫుల్ బోర్డులు చూస్తుంటే మేము విజయం సాధించామనే ఆనందం కలిగింది. సినిమాకు అన్ని చోట్ల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని అన్నారు హీరో సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా నీరజ కోన తెరకెక్కించిన చిత్రం 'తెలుసు కదా'. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రెస్ మీట్ నిర్వహించింది. చిత్ర దర్శకురాలు నీరజ కోన మాట్లాడుతూ 'సినిమాకు వస్తున్న స్పందనను చూస్తుంటే చాలా ఎమోషనల్‌గా ఉంది. చిత్ర కథలో మేము కనెక్ట్ అయిన పాయింట్‌తో ప్రేక్షకులు కూడా అంతే అద్భుతంగా కనెక్ట్ అయ్యారు. మా నిర్మాతలు విశ్వ గారు, కృతి గారు, హీరో సిద్ధు, హీరోయిన్లు రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి, చిత్ర బృందం మొత్తానికి కృతజ్ఞతలు' అని అన్నారు. నటుడు వైవా హర్ష మాట్లాడుతూ 'మా చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని చెప్పారు.



అనుబంధాలను ఆవిష్కరించే చిత్రం

'నేను నటించే సినిమాలు చాలా బావుంటాయి అనే ఇమేజ్‌ను ప్రేక్షకుల దగ్గర తెచ్చుకోవాలనేదే నా ప్రయత్నం. అది 'కె-ర్యాంప్' చిత్రంతో పూర్తిగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. కుటుంబ అనుబంధాలను తెరపై గొప్పగా ఆవిష్కరించే చిత్రమిది' అని కిరణ్ అబ్బవరం అన్నారు. ఆయన కథానాయకుడిగా జైన్స్ నాని దర్శకత్వం వహించిన చిత్రం 'కె-ర్యాంప్'. రాజేశ్ దండా, శివ బొమ్మక్ నిర్మించారు. నేడు ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా శుక్రవారం చిత్రబృందం మీడియాతో ముచ్చటించింది. జైన్స్ నాని మాట్లాడుతూ 'మా సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే ప్రచార చిత్రాలతో మంచి ఆసక్తి ఏర్పడింది. ఈ సినిమాలో డైలాగ్స్ ప్రేక్షకులకు బాగా నచ్చాయి. వాటిని ప్రేక్షకులు చెబుతుంటే చాలా సంతోషంగా అనిపించింది. ప్రథమార్థంలో ప్రేమకథ, ద్వితీయార్థంలో కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటాయి' అని చెప్పారు.



